తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 18
పేజీలు : 8
వెల : 4
మల్కాజిగిరి
ఆదివారం, 30-07-2023



జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....
విలేకర్లు కావలెను
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me


# అసెంబ్లీ సమావేశాలకు అంతా రెడీ



**హైదరాబాద్ :**
తెలంగాణ శాసనసభ, శాసనమండలి సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. ఆగస్టు 3వ తేదీ నుంచి సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వర్షాకాల అసెంబ్లీ సమావేశాలకు సిద్ధమైంది తెలంగాణ సర్కార్. ఆగస్టు ఆగస్టు 3 నుంచి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఇదే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో... శాసనసభ సమావేశాలు వాడీవేడీగా సాగే అవకాశం ఉంది. ఇక ఈ సమావేశాల్లో ప్రభుత్వం పలు కీలక ప్రకటనలు చేసే అవకాశం ఉంది. ఈ ఏడాదికి సంబంధించి ఇవే చివరి అసెంబ్లీ సమావేశాలు కావటంతో... అన్ని వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బీఆర్‌ఎస్ ప్రభుత్వం.... ఏమైనా ప్రకటనలు చేస్తుందా అన్న చర్చ మొదలైంది.మరోవైపు జులై 31న మంత్రివర్గ సమావేశం జరగనుంది. సీఎం కేసీఆర్ అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ భేటీ నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో వరదలు, ఇతర అంశాలపై చర్చించనున్నారు. వీటితో పాటు సుమారు 50 అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. ఆర్టీసీ ఉద్యోగులకు జీతభత్యాల పెంపు తదితర అంశాలపైనా చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశముంది.భారీ నుంచి అతి భారీ వర్షాల నేపథ్యంలో సంభవించిన వరదలు, ప్రభుత్వ చర్యలపై కేబినెట్ సమీక్షించనున్నది. రాష్ట్రంలో వ్యవసాయ సాగు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో.. అకాల వర్షాల వల్ల వ్యవసాయ రంగంలో తలెత్తిన పరిస్థితులను అంచనా వేస్తూ అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ వ్యవసాయ విధానాలపై కేబినెట్ చర్చించే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఉధృతంగా కురిసిన వర్షాల వల్ల వాగులు, వంకలు పొంగిపొర్లి రోడ్లు తెగిపోవడం, రవాణా మార్గాలకు జరిగిన నష్టాన్ని అంచనా వేయనున్నది. అందుకు యుద్ధప్రాతిపదికన రోడ్లను తిరిగి పునరుద్ధరించడం కోసం చేపట్టనున్న చర్యలపై కేబినెట్ చర్చించనున్నది. అదే సందర్భంలో..ఆర్టీసీ సంస్థకు సంబంధించిన అంశాలపై కేబినెట్ చర్చించి నిర్ణయం తీసుకోనుంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇవే చివరి అసెంబ్లీ సమావేశాలు అయ్యే అవకాశం ఉంది. అక్టోబర్ ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. డిసెంబర్ మొదటి వారంలో ఎన్నికలు జరుగుతాయి. మరో నాలుగు రాష్ట్రాల ఎన్నికలతో కలిపి నిర్వహించాల్సి రావడంతో డిసెంబర్ మొదటి వారానికల్లా పూర్తి చేస్తారు. జనవరి వరకూ అసెంబ్లీ గడువు ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం.. తొమ్మిదేళ్లలో తెలంగాణ సాధించిన ప్రగతిని.. ప్రజల ముందు ఉంచేందుకు.. కేసీఆర్ సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది. అదే సమయంలో తెలంగాణ ప్రగతికి.. విపక్షాలు ఎలా అడ్డుపడుతున్నాయో అసెంబ్లీ వేదికగా చెప్పే అవకాశం ఉందని అంటున్నారు.ముఖ్యంగా ఉచిత విద్యుత్ విషయంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను.. అసెంబ్లీ వేదికగా ప్రస్తావించి కాంగ్రెస్ తీరును ఎండగట్టనున్నట్లుగా చెబుతున్నారు. కేసీఆర్ ఈ అసెంబ్లీ సమావేశాలను చాలా పకడ్బందీ వ్యూహంతో నిర్వహిస్తున్నారని బీఆర్‌ఎస్ వర్గాలు కూడా గట్టి నమ్మకంతో ఉన్నాయి.

## బీఆర్‌ఎస్ జోలికి వస్తే ఖబడ్దార్..!



3 లో



# ఇండియా కెప్టెన్ ఎవరు..?



## బీఆర్‌ఎస్ కలుస్తుందా..?

ఇండియా కూటమికి సారథ్యం వహించే నేత ఎవరు అనేది ఆసక్తికరంగా మారింది. ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ కాబట్టి యుపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ పేరు వినిపిస్తున్నప్పటికీ ఇంతవరకు అధికారికంగా ప్రకటించలేదు. 2004 నుంచి యుపీఏ చైర్ పర్సన్ గా ఉంటున్న సోనియాగాంధీ పేరు దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తోంది. గత పది రోజుల నుంచి ఇండియా కూటమికి నేత ఎవరు అనే చర్చ కొనసాగుతోంది. యుపీఏ చైర్ పర్సన్ గా ఆమె సమర్థవంతంగా పని చేశారు. 2004 నుంచి 2014 వరకు బలమైన ఎన్డీఏ కూటమిని మట్టి కరిపించి రెండు పర్యాయాలు అధికారంలో తీసుకురావడంలో సోనియా గాంధీ ముఖ్య భూమిక వహించిన సంగతి తెలిసిందే. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి వ్యతిరేకంగా 26 ప్రతిపక్షాలు కూటమిగా ఏర్పడిన విషయం తెలిసిందే. 'ఇండియా' పేరుతో ఏర్పడిన ఈ కూటమికి నాయకత్వం వహించేది ఎవరని రాజకీయ వర్గాలతో పాటు సామాన్యులలోనూ ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రెండు మార్లు సమావేశం అయినప్పటికీ కూటమికి నాయకుడిని ఎన్నుకోవడంపై ప్రతిపక్షాలు ఓ నిర్ణయానికి రాలేదు. ప్రస్తుతం ఈ విషయంపైనే బీజేపీ సహా ఎన్డీయే కూటమి నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రతిపక్షాల కూటమిని ముందుండి నడిపించే నాయకుడే లేడని ఎద్దేవా చేస్తున్నారు. తాజాగా ఇండియా కూటమికి నాయకుడు ఎవరన్న ప్రశ్నకు మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన (ఉద్ధవ్) పార్టీ చీఫ్ ఉద్ధవ్ థాకరే స్పందించారు. ఇండియా కూటమికి నాయకుడంటూ ఎవరూ లేరని ఉద్ధవ్ స్పష్టం చేశారు. అయితే, ప్రజాస్వామ్యాన్ని, దేశాన్ని రక్షించేందుకు తామంతా కూటమిగా ఏర్పడ్డామని, కూటమిలోని పార్టీల ఉమ్మడి లక్ష్యం అదేనని వివరించారు. కూటమికి నాయకుడిని ఎన్నుకోవాల్సిన అవసరం అంతగా లేదని చెప్పారు. జనాలకు పెద్దగా తెలియని వ్యక్తులు కూడా అవకాశం రాగానే తమలోని నాయకత్వ లక్షణాలను ప్రదర్శించి అందరి మెప్పును పొందారని చెప్పారు.

2 లో

# వరదల్లో 18 మంది మృతి 12 మంది మిస్సింగ్



**హైదరాబాద్ :**
తెలంగాణలోని భారీ వర్షాలు, వరదలు పలుచోట్ల తీవ్ర విషాదాన్ని నింపాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 18 మందికిపైగా మృతి చెందారు. గల్లంతు అయిన వారిలో కొందరి ఆచూకీ లభ్యం కాకపోవటంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది రాష్ట్రంలో భారీగా కురుసిన వర్షాల దాటికి జనజీవనం అస్తవ్యస్తమైపోయింది. మరోవైపు వరదల దాటికి పలు జిల్లాల్లో తీవ్ర ప్రాణ, ఆస్తి నష్టం జరిగింది. గత మూడు రోజుల్లో వాగులు, వరద నీటిలో పదుల సంఖ్యలో ప్రజలు గల్లంతయ్యారు. ఇప్పుడిప్పుడే చాలా మంది మృతదేహాలు లభ్యమవుతున్నాయి. వారిలో కొందరి మృతదేహాలు గురు, శుక్రవారాల్లో బయటపడ్డాయి. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 18 మందికిపైగా మృతి చెందారు. గల్లంతైన వారి సంఖ్య ఇంకా పెద్ద సంఖ్యలోనే ఉందని తెలుస్తోంది. ప్రధానంగా... ములుగు జిల్లా జంపన్నవాగు వరదలో గల్లంతైన 15మందిలో ఎనిమిది మంది మృతదేహాలు శుక్రవారం లభ్యమయ్యాయి. మిగతావారి కోసం గాలింపు కొనసాగుతోంది. దీనిపై మంత్రి సత్యవతి రాథోడ్ కూడా ప్రకటన చేశారు.ములుగు జిల్లాలో రెండు, మూడు రోజులుగా కురుస్ను భారీ వర్షాలకు జనజీవనం స్థంభిచిపోయింది. వాగులు, వంకలు పొంగి పొర్లుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామంలో గురువారం వరదలో గల్లంతైన 11 మంది మృతి చెందారు. శుక్రవారం వీరి మృతదేహాలు లభించాయి. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.4 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వనున్నట్లు మంత్రి సత్యవతి రాథోడ్ ప్రకటించారు. తక్షణ సాయం కింద రూ. 25 వేల మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.వరదల దాటికి ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ప్రాణ నష్టం ఎక్కువగా

మిగతా 2 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

మొదటిపేజీ తరువాయి

## వరదల్లో 18 మంది మృతి 12 మంది మిస్సింగ్

జరిగింది. ఇక ఖమ్మం జిల్లాలోనూ వరదల తీవ్రత అధికంగా ఉంది. జలగంనగర్ వద్ద మున్నేరు వరదలో గురువారం గల్లంతైన వ్యక్తి మృతదేహం కూడా లభ్యమైంది. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం పరిధిలో కూడా ఒక మృతదేహం చిక్కింది. ఆసిఫాబాద్, కొత్తగూడెం జిల్లాలో కూడా గల్లంతైన పలువురు చనిపోయారు. ఇక 12 మందికిపైగా గల్లంతైన వారి ఆచూకీ తెలియాల్సి ఉంది మరోవైపు గోదావరికి క్రమంగా వరద ఉద్ధృతి పెరుగుతోంది. ఫలితంగా భద్రాచలం వద్ద ఉగ్రరూపం దాల్చుతోంది. భద్రాచలం వద్ద నీటిమట్టం 53 అడుగులు దాటిపోయింది. దీంతో అధికారులు 3వ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇప్పటికే 430 గ్రామాలకు చెందిన ప్రజలను 40 పునరావాస కేంద్రాలకు తరలించారు. వరద బాధిత ప్రాంతాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి. వరదల పరిస్థితిపై సమాచారం అడిగి తెలుసుకున్నారు.

## ఐటీ కారిడార్ లో లేడీస్ స్పెషల్

**జయభేరి, హైదరాబాద్ :**

టీ కారిడార్ లో పని చేసే మహిళలకు గుడ్ న్యూస్ చెప్పింది తెలంగాణ ఆర్టీసీ. వారికోసం ప్రత్యేక మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సును ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. గత కొంతకాలంగా వినూత్న నిర్ణయాలతో ఆర్టీసీని బలోపేతం చేసే దిశగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అడుగులు వేస్తోంది. ఓ వైపు ప్రస్తుతం ఉన్న భారాన్ని తగ్గించుకోవటంతో పాటు... ప్రయాణికులను ఆకర్షించేలా మార్పులు తీసుకువస్తోంది. ఇప్పటికే చాలా ఆఫర్లను ప్రకటించగా... తాజాగా ఐటీ కారిడార్ లో పని చేసే మహిళలకు గుడ్ న్యూస్ చెప్పింది. హైదరాబాద్ ఐటీ కారిడార్ లో మహిళా ప్రయాణికుల కోసం ప్రత్యేక మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సును ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది టీఎస్ఆర్టీసీ. ఈ లేడీస్ స్పెషల్ బస్సు 'జేఎన్టీయూ-వేవ్ రాక్' మార్గంలో ఉదయం, సాయంత్రం నడుస్తుందని తెలిపింది. ఈ నెల 31 నుంచి అందుబాటులోకి వచ్చే ఈ ప్రత్యేక బస్సును.. మహిళా ప్రయాణికులు వినియోగించుకుని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సంస్థ కోరింది. ఈ మేరకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఓ ప్రకటన విడుదల చేశారు.: మున్నేరు వరద ప్రవాహంతో హైదరాబాద్ విజయవాడ మార్గంలో రాకపోకలు నిలిచిపోవడంతో గురువారం సాయంత్రం నుంచి రవాణా స్తంభించింది. ఈ మార్గంలో ప్రయాణించే బస్సులు పూర్తిగా నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ ప్రత్యామ్నయ మార్గంలో ప్రయాణాలను పునరుద్ధరించింది. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై ఇంకా వరద ప్రవాహం కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా కీసర టోల్గేట్ సమీపంలోని ఐతవరం వద్ద మున్నేరు వాగు ఉధృతి నేపథ్యంలో ఆ రహదారిపై రాకపోకలు స్తంభించాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌విజయవాడ మార్గంలో రెగ్యులర్ సర్వీసులను తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ రద్దు చేసింది. ఈ మార్గంలో ఆర్టీసి సర్వీసులు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికే ప్రయాణంలో ఉన్న వారు ముందుకు వెళ్లే అవకాశం లేకపోవడంతో ఎక్కడివారు అక్కడే నిలిచిపోయారు. దీంతో టిఎస్ఆర్టీసీ ప్రత్యామ్నాయంగా హైదరాబాద్ నుంచి మిర్యాలగూడ, పిడుగురాళ్ల, గుంటూరు మీదుగా విజయవాడకు బస్సులను నడపుతున్నట్లు ఆర్టీసి ఎండి సజ్జన్నార్ ప్రకటించారు. నార్కట్‌పల్లి గుంటూరు మార్గంలో ప్రతి అరగంటకో బస్సు హైదరాబాద్ లోని ఎంజీబీఎస్ నుంచి బయలుదేరుతుందని వివరించారు. ప్రయాణికులు ఈ సదుపాయాన్ని వినియోగించు కోవాలని ఎండీ కోరారు.. మరింత సమాచారం కోసం టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 04069440000, 04023450033ను సంప్రదించాలని టిఎస్ఆర్టీసి ఎండీ సజ్జన్నార్ సూచించారు.

## భారీ తాయిలాలతో కేబినెట్ అజెండా రెడీ

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ కేబినెట్ భేటీకి ముహూర్తం ఫిక్స్ అయింది. జులై 31వ తేదీన సీఎం కేసీఆర్ అధ్యక్షతన మంత్రివర్గం సమావేశం కానుంది. అజెండా కూడా ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. మంత్రివర్గ భేటీపై కీలక ప్రకటన వచ్చేసింది. జులై 31 తేదీన మధ్యాహ్నం 2 గంటల కు తెలంగాణ కేబినెట్ భేటీ కానుంది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర కేబినెట్ సమావేశాన్ని నిర్వహించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ సందర్భంగా.. దాదాపు 40 నుంచి 50 అంశాల మీద రాష్ట్ర కేబినెట్ చర్చించనున్నది. ఇందులో భాగంగా.. భారీ నుంచి అతి భారీ వర్షాల నేపథ్యంలో సంభవించిన వరదలు, ప్రభుత్వ చర్యలపై కేబినెట్ సమీక్షించనున్నది. రాష్ట్రంలో రైతాంగం వ్యవసాయ సాగు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో.. అకాల వర్షాల వల్ల రాష్ట్ర వ్యవసాయ రంగంలో తలెత్తిన పరిస్థితులను అంచనా వేస్తూ అనుసరించవలసిన ప్రత్యామ్నాయ వ్యవసాయ విధానాలపై మంత్రివర్గం చర్చించనుంది. రాష్ట్రంలో ఉధృతంగా కురిసిన వర్షాల వల్ల వాగులు, వంకలు పొంగిపొర్లి రోడ్లు తెగిపోవడం, రవాణా మార్గాలకు జరిగిన నష్టాన్ని అంచనా వేయనున్నది. అందుకు యుద్ధప్రాతిపదికన రోడ్లను తిరిగి పునరుద్ధరించడం కోసం చేపట్టనున్న చర్యలపై కేబినెట్ లో చర్చిస్తారు. ఇదే సందర్భంలో.. ఆర్టీసీ సంస్థకు సంబంధించిన అంశాలపై కేబినెట్ చర్చించనున్నది. ఆర్టీసీ ఉద్యోగులకు జీతభత్యాల పెంపు తదితర అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు ప్రకటించే ఛాన్స్ ఉందని సమాచారంగత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల్లో తెలంగాణలో అత్యధిక వర్షపాతం నమోదైంది. ఒకే రోజు 64.9 సెం.మీ. వర్షం కురిసింది. తెలంగాణలో ఇప్పటివరకు ఇదే అత్యధిక వర్షపాతంగా నమోదైంది. ములుగు జిల్లా లక్ష్మీదేవిపల్లిలో ఈ రికార్డు నమోదైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల చరిత్రలో 2013 జులై 19న ములుగు జిల్లా వాజేడులో కురిసిన 51.75 సెం.మీ. వర్షం రికార్డుగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు ఇదే అత్యధిక వర్షపాతంగా నమోదై ఉంది. గురువారం దీన్ని మూడో స్థానానికి చేర్చేలా ములుగు జిల్లా వెంకటాపురం మండలం లక్ష్మీదేవిపేటలో 64.9 సెం.మీ. కురిసింది. కుండపోత వర్షాలతో రాష్ట్ర వర్షపాతంలో రోజు రోజుకు కొత్త రికార్డులు చేరుతున్నాయి. గురువారం కురిసిన కుండపోత వర్షానికి ఒకేసారి నాలుగు చోట్ల కొత్త రికార్డులు నమోదయ్యాయి. భూపాలపల్లి జిల్లా చిట్యాలలో 61.8 సెం.మీ వర్షం పడింది. ఇది రాష్ట్ర చరిత్రలో రెండో అత్యధికంగా నమోదైంది. కొత్తగా భూపాలపల్లి జిల్లా చెల్పూరులో 47 సెం.మీ. వర్షపాతం, రేగొండలో 46 సెం.మీ. వర్షపాతంతో అయిదు, ఆరు గరిష్ఠ వర్షపాతాలుగా నిలిచాయి. 2013 జులై 23న కొమురం భీమ్ జిల్లా దహేగాంలో కురిసిన 50.36 సెం.మీ వర్షపాతం 4వ స్థానంలో కొనసాగుతోంది. మంగళవారం నిజామాబాద్ జిల్లా వేల్పూరులో కురిసిన 43.1 సెం.మీ వర్షపాతం ఏడో స్థానంలో నిలిచింది. 2016 సెప్టెంబరు 24న నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో కురిసిన 39.5 సెం.మీ. ఎనిమిదో స్థానంలో ఉంది. గురువారం వరంగల్ జిల్లా మొగుళ్లపల్లిలో 39.4, భద్రాద్రి జిల్లా కర్కగూడెంలో 39, కరీంనగర్ జిల్లా మల్యాల 38.5 సెం.మీ కురిసింది. ఇవి 9 నుంచి 11వ భారీ వర్షపాతాలుగా నిలిచాయి. గురువారం హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో 36.3, ఆదిలాబాద్ జిల్లా సిరికొండలో 32.6, కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో 31.2, భూపాలపల్లి జిల్లా టేకుమట్లలో 31.1 సెం.మీ. వర్షం పడింది. రాష్ట్రంలోని 25 ప్రాంతాల్లో 20 సెం.మీ.కు పైగా వర్షం నమోదైంది. రాష్ట్ర వ్యాప్తంగా 240 కేంద్రాల్లో 10 సెం.మీ.కుపైగా కురిసింది. ఈ స్థాయిలో వర్షాలు కురవడంతో గతంలో ఎన్నడు లేదని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు

# ఇండియా కెప్టెన్ ఎవరు..?

**జయభేరి, న్యూఢిల్లీ :**

ఇండియా కూటమికి సారథ్యం వహించే నేత ఎవరు అనేది ఆసక్తికరంగా మారింది. ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ కాబట్టి యుపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ పేరు వినిపిస్తున్నప్పటికీ ఇంతవరకు అధికారికంగా ప్రకటించలేదు. 2004 నుంచి యుపీఏ చైర్ పర్సన్ గా ఉంటున్న సోనియాగాంధీ పేరు దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తోంది. గత పది రోజుల నుంచి ఇండియా కూటమికి నేత ఎవరు అనే చర్చ కొనసాగుతోంది. యుపీఏ చైర్ పర్సన్ గా ఆమె సమర్ధవంతంగా పని చేశారు. 2004 నుంచి 2014 వరకు బలమైన ఎన్డిఏ కూటమిని మట్టి కరిపించి రెండు పర్యాయాలు అధికారంలో తీసుకురావడంలో సోనియా గాంధీ ముఖ్య భూమిక వహించిన సంగతి తెలిసిందే. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి వ్యతిరేకంగా 26 ప్రతిపక్షాలు కూటమిగా ఏర్పడిన విషయం తెలిసిందే. 'ఇండియా' పేరుతో ఏర్పడిన ఈ కూటమికి నాయకత్వం వహించేది ఎవరని రాజకీయ వర్గాలతో పాటు సామాన్యులలోనూ ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రెండు మార్లు సమావేశం అయినప్పటికీ కూటమికి నాయకుడిని ఎన్నుకోవడం పై ప్రతిపక్షాలు ఓ నిర్ణయానికి రాలేదు. ప్రస్తుతం ఈ





విషయంపైనే బీజేపీ సహా ఎన్డీయే కూటమి నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రతిపక్షాల కూటమిని ముందుండి నడిపించే నాయకుడే లేడని ఎద్దేవా చేస్తున్నారు. తాజాగా ఇండియా కూటమికి నాయకుడు ఎవరన్న ప్రశ్నకు మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన (ఉద్ధవ్) పార్టీ చీఫ్ ఉద్ధవ్ థాకరే స్పందించారు. ఇండియా కూటమికి నాయకుడంటూ ఎవరూ లేరని ఉద్ధవ్ స్పష్టం చేశారు. అయితే, ప్రజాస్వామ్యాన్ని, దేశాన్ని రక్షించేందుకు తామంతా కూటమిగా ఏర్పడ్డామని, కూటమిలోని పార్టీల ఉమ్మడి లక్ష్యం అదేనని వివరించారు. కూటమికి నాయకుడిని ఎన్నుకోవాల్సిన అవసరం అంతగా లేదని చెప్పారు. జనాలకు పెద్దగా తెలియని వ్యక్తులు కూడా అవకాశం రాగానే తమలోని నాయకత్వ లక్షణాలను ప్రదర్శించి అందరి మెప్పును పొందారని చెప్పారు. చరిత్రలో ఇందుకు చాలా ఉదాహరణలు ఉన్నాయని ఉద్ధవ్ పేర్కొన్నారు. మాజీ ప్రధాని, దివంగత నేత పీవీ నరసింహారావు ఇందుకు చక్కని ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. రాజీవ్ గాంధీ హత్యానంతరం తర్వాత ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లారని ఉద్ధవ్ గుర్తుచేశారు.

**బీఆర్ఎస్ కలుస్తుందా...**

కొన్ని రోజులుగా బిజెపికి బీ టీంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ సడెన్ గా ప్లేట్ మార్చింది. విపక్ష కూటమి ఏర్పాటు చేసిన పాట్నా, బెంగుళూరు సమావేశాలకు దూరంగా ఉన్న బిఆర్ఎస్ ఎన్డియేపై అసమ్మతి నోటీసు ఇచ్చి కొత్త రాజకీయ సమీకరణాలకు ఆజ్యం పోసింది. ఐదేళ్ల క్రితం మోదీ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టినప్పుడు కెసీఆర్ ఆధ్వర్యంలోని టీఆర్ఎస్ మోదీ వెంట ఉన్నారు. అప్పట్లో కాంగ్రెస్ ను వ్యతిరేకించిన కెసీఆర్ పార్టీ లోకసభలో ప్రవేశ పెట్టిన అసమ్మతి నోటీసుతో తిరిగి విపక్ష కూటమి ఇండియాకు చేరువ కావాలని చూస్తున్నారు. మణిపూర్ హింసను నిరసిస్తూ బిఆర్ఎస్ మోదీప్రభుత్వంపై అసమ్మతి నోటీసు ఇచ్చింది. బిఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వర రావు లోకసభలో అసమ్మతి నోటీసు జారీ చేశారు. ఆయన వెంట ఎంఐఎం కూడా ఉంది. ఇటీవలె బిఆర్ఎస్ కు దూరమైన ఎంఐఎం మణిపూర్ హింసపై ప్రవేశపెట్టే అసమ్మతి నోటీసుకు మద్దతుగా నిలిచింది. ఎంఐఎం కూడా అసమ్మతి నోటీసు ఇచ్చింది. ఎంఐఎం మాత్రం కాంగ్రెస్ కు బాసటగా నిలవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. భాగ్యలక్ష్మి వివాదంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యుపీఏ నుంచి ఎంఐఎం వైదొలగింది. ఎంఐఎం మొదటి నుంచి కాంగ్రెస్ కు దగ్గరగా ఉండేది. తిరిగి అదే సాంప్రదాయాన్ని కొనసాగించాలని చూస్తుంది. లిక్కర్ స్కాంలో కెసీఆర్ కూతురు కవిత పేరు ఉండటంతో కొన్ని రోజులుగా బిజెపిని కానీ, మోదీ ప్రభుత్వాన్ని కెసీఆర్ పల్లెత్తు మాట అనడం లేదు. బిజెపికి బిఆర్ఎస్ బీటీంగా మారిపోయిందని ప్రచారం జరిగింది. కవిత అరెస్ట్ ను అడ్డుకోవడానికి కెసీఆర్ స్వయంగా బిజెపి అధిష్టానంతో రహస్యంగా సమావేశమైనట్లు తెలుస్తోంది. బిజెపి తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ ను మార్చడానికి ఎక్కువ దృష్టి పెట్టి సక్సెస్ అయ్యారు. ఎన్డీఏ ప్రభుత్వంపై అసమ్మతి నోటీసు కెసీఆర్ హైడ్రామా అనే ప్రచారం కూడా జరుగుతోంది. ఉత్తుత్తి అసమ్మతి నోటీసు అని రాజకీయ విశ్లేషకుడు ఒకరు అన్నారు. దక్షిణాదిలో కర్ణాటక నుంచి విక్టరీ సాధించిన కాంగ్రెస్ తెలంగాణలో కూడా గెలవవచ్చు అని పలు సర్వేలు చెబుతున్నాయి. కెసీఆర్ తెప్పించుకున్న సర్వేలో కూడా కాంగ్రెస్ విక్టరీ ఉండటంతో కర్ణాటక ఫలితాల తర్వాత కెసీఆర్ కు కాంగ్రెస్ భయం పట్టుకుంది. ప్రతీ సారీ కాంగ్రెస్ ను విమర్శిస్తున్నారు. ప్రస్తుతం బిఆర్ఎస్ ఇండియా కూటమికి దగ్గరవుతున్నట్లు కనిపిస్తోంది.

# గురక మరణానికి సంకేతమా..?

## గురక ఎక్కువగా వస్తే ఏం చెయ్యాలో తెలుసా..?

నిద్రపోతున్నప్పుడు ముక్కు నుంచి గాలి ఊపిరితిత్తుల్లోకి వెళ్లే మార్గంలో అడ్డంకులు ఏర్పడిన సమయంలో గురక వస్తుంది. గురక వచ్చినప్పుడు నోటి ద్వారా శ్వాస తీసుకుంటారు. ఆ మార్గంలోనూ అవాంతరాలుంటే అప్పుడు కుచించుకుపోయిన మార్గం నుంచి గాలి వెళ్లాల్సి ఉండడంతో చుట్టుపక్కల ఉన్న కణజాలాలు కదలికకు గుర్రై చప్పుళ్లు వస్తాయి. అయితే మనలో చాలా మందికి గురక అలవాటు ఉంటుంది. నిద్రలోకి జారుకున్నారంటే చాలు గురక శబ్దం వస్తుంది. దీంతో పక్కనున్న వారికి నిద్ర పట్టదు. లావుగా ఉన్నవారైనా సన్నంగా నాజూగ్గా ఉన్న వారికైనా గురక సామాన్యమే. పురుషులైనా స్త్రీలైనా గురక బారిన పడుతుంటారు. ముక్కుతోని శ్వాస తీసుకునే బదులు నోటితో తీసుకోవడం వల్ల గురక వస్తుంది. ప్రాణాయామం.. నోటితో కాకుండా ముక్కుతో గాలి తీసుకునేందుకు ప్రయత్నించాలి. ప్రాణాయామం చేయడం వల్ల ముక్కు సాఫీగా మారుతుంది. ముక్కుతో గాలి తీసుకుంటే గురక సమస్య ఉండదు. శ్వాస తీసుకునేందుకు సూర్యనాడి చంద్రనాడి ప్రాణాయామం బాగా పనిచేస్తుంది. దీని వల్ల గురక సమస్యను కొంతవరకు అవకాశం వస్తుంది. అందుకే వీటిని కచ్చితంగా పాటిస్తే ఎంతో ఉపయోగం ఉంటుంది. గుండెపోటు ముప్పు.. ఆవునెయ్యిని వేడి చేసి ముక్కులలో వేసుకోవడం, అర చేతికి, కాళ్లకు మర్దన చేయడం మంచిది. కొంచెం వాము కషాయం తాగడం వల్ల కూడా గురక సమస్య దూరం అవుతుంది. గురక వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు సైతం సూచిస్తున్నారు. గుండె జబ్బులకు మూలంగా గురక నిలుస్తుంది. అందుకే గురకే కదా అని నిర్లక్ష్యం చేస్తే నష్టాలు వస్తాయి. గురక తగ్గించుకుంటేనే..గురకను తగ్గించుకోవాలి. గురకను దూరం చేసుకోకపోతే తిప్పలు తప్పవు. అనారోగ్య సమస్యలకు మూలంగా నిలుస్తుంది. అందుకే గురకను సాధ్యమైనంత వరకు తగ్గించుకోవడమే మేలు. సులభతరమైన చిట్కాలు వాడుకుని గురక నుంచి దూరం కావాల్సిందే. లేదంటే జీవితంలో ఎన్నో సమస్యలకు మూలంగా నిలవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది.



# ఆగస్టు 1 నుంచి మార్పులు

**జయభేరి, హైదరాబాద్ :**


డబ్బుకు సంబంధించి, ఆగస్టు నెలలో చాలా మార్పులు జరగబోతున్నాయి. ఆ మార్పులు మీ సేవింగ్స్, ఇన్వెస్ట్‌మెంట్స్, బెనిఫిట్స్ మీద ప్రభావం చూపొచ్చు. స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఐటీఆర్ ఫైలింగ్ నుంచి క్రెడిట్ కార్డ్ రూల్స్ వరకు, ఆగస్టులో జరిగే మార్పుల గురించిన ఇన్ఫర్మేషన్ ఇది. వీటి గురించి ముందే తెలుసుకుంటే, జేబు మీద పడే భారాన్ని తెలివిగా తప్పించుకోవచ్చు.

**క్రెడిట్ కార్డ్ రూల్స్**

ఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ కోబ్రాండెడ్ క్రెడిట్ కార్డ్‌ను మీరు ఉపయోగిస్తుంటే, మీ కోసం ఒక ఇంపార్టెంట్ అప్‌డేట్. 12 ఆగస్టు 2023 నుంచి, ఈ కార్డ్‌తో మీరు హోటల్, ఫ్లైట్ పేమెంట్స్, మింత్రాలో షాపింగ్ చేస్తే వచ్చే క్యాష్ బ్యాక్‌లో బ్యాంకు భారీ కోత పెట్టింది. గతంలో 5 శాతం క్యాష్‌బ్యాక్ వచ్చేది, ఆగస్టు 12 నుంచి దానిని 1.5 శాతానికి కట్ చేసింది. ఇంకా చాలా రకాల షాపింగుల మీద ఒక్క రూపాయి కూడా క్యాష్‌బ్యాక్ జమ చేయదు. ఈ కార్డుతో సంవత్సరానికి రూ.2 లక్షలు ఖర్చు చేస్తే యాన్యువల్ ఫీజు ఉండేది కాదు. ఈ బెనిఫిట్ కోసం ఇకపై ఏడాదికి రూ.3.5 లక్షలు ఖర్చు చేయాలి. ఎస్బీఐ అమృత్ కలశ్ లాస్ట్ డేట్ ఎస్బీఐ ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్ అమృత్ కలశ్‌లో పెట్టుబడి పెట్టడానికి చివరి తేదీ ఆగస్ట్ 15. ఇది 400 రోజుల టర్మ్ డిపాజిట్ పథకం. వడ్డీ రేటు సాధారణ కస్టమర్లకు 7.1 శాతం & సీనియర్ సిటిజన్లకు 7.6 శాతంగా ఉంటుంది. ఈ స్పెషల్ ఎఫ్డీ కింద ప్రిమెచ్యూర్ విత్‌డ్రాయల్, లోన్ సదుపాయాలుకూడా పొందొచ్చు. ఇండియన్ బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల గడువు ఇండియన్ బ్యాంక్ తీసుకొచ్చిన ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం "ఇండ్ సూపర్ 400 డేస్". ఈ 400 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం కింద రూ.10,000 నుంచి రూ.2 కోట్ల వరకు పెట్టుబడి. పెట్టవచ్చు. దీనికి లాస్ట్ డేట్ ఆగస్టు 31వ తేదీ. 400 రోజుల ప్రత్యేక ఎఫ్డీ కింద, సాధారణ ప్రజలకు 7.25% వడ్డీ & సీనియర్ సిటిజన్లకు 7.75% వడ్డీ ఇస్తోంది. ఇండియన్ బ్యాంక్ యొక్క 300రోజుల ఎఫ్డీకి కూడా చివరి తేదీ ఆగస్టు 31. ఈ స్కీమ్ 5 వేల నుంచి 2 కోట్ల రూపాయల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ స్కీమ్ కింద, సాధారణ ప్రజలకు 7.05 శాతం & సీనియర్ సిటిజన్‌లకు 7.55 శాతం వడ్డీని బ్యాంక్ ఇస్తోంది.

**ఐడిఎఫ్సీ బ్యాంక్ స్పెషల్ ఎఫ్డీ**

ఐడిఎఫ్సీ బ్యాంక్, అమృత్ మహోత్సవ్ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్‌ను 375 రోజులు & 444 రోజుల కాల గడువుతో ప్రారంభించింది, దీనిలో పెట్టుబడి పెట్టడానికి ఆగస్టు 15వ తేదీ వరకే అవకాశం ఉంది. 375 రోజుల ఫిక్స్‌డ్



డిపాజిట్ మీద గరిష్ట వడ్డీ 7.60 శాతం, 444 రోజుల ఎఫ్డీ మీద గరిష్ట వడ్డీ 7.75 శాతం చొప్పున బ్యాంక్ చెల్లిస్తోంది. ఆదాయ పన్ను రిటర్న్ జులై 31వ తేదీ లోపు ఐటీఆర్ ఫైల్ చేయకుంటే, ఆగస్టు 1 నుంచి జరిమానాతో కలిపి ఫైల్ చేయాల్సి వస్తుంది. పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని బట్టి, లేట్ ఫైన్ రూపంలో వెయ్యి నుంచి 5 వేల రూపాయల వరకు కట్టాలి. లేట్ ఫైన్‌తో కలిపి ఆలస్యంగా రిటర్న్ ఫైల్ చేయడానికి డిసెంబర్ 31వ తేదీ వరకు సమయం ఉంది. వంట గ్యాస్ రేట్లు ప్రతి నెల 1వ తేదీన, డొమెస్టిక్ & కమర్షియల్ వంట గ్యాస్ రేట్లను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు మారుస్తాయి. ఆగస్టు 1న కూడా వంట గ్యాస్ రేట్లు మారతాయి/స్థిరంగా ఉండొచ్చు.

**బ్యాంకు సెలవులు**

ఆగస్టులో, కచ్చితంగా బ్యాంక్‌కు వెళ్లి పూర్తి చేయాల్సిన పని ఏదైనా మీరు పెట్టుకుంటే, ఆ నెలలో బ్యాంక్ సెలవుల గురించి కూడా మీరు తెలుసుకోవాలి. వచ్చే నెలలో (ఆగస్టులో) బ్యాంకులకు మొత్తం 14 రోజులు హాలిడేస్ ఉన్నాయి. అయితే, ప్రాంతాన్ని బట్టి ఈ సెలవు రోజులు మారతాయి.

ప్రభాత
# జయభేరి
jayabheridaily.com



# బీఆర్ఎస్ జోలికి వస్తే ఖబడ్దార్..!

## బీజేపీ నాయకులను హెచ్చరించిన.. పీర్జాదిగూడ కార్పోరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు
## మహిళా కార్పొరేటర్ రమ్యాసతీష్, నాయకుడు రఘువర్ధన్‌పై దాడి విచారం

**జయభేరి, మేడిపల్లి :**

వానాకాలంలో కప్పలు బెక బెకమని బయటకు వచ్చినట్లుగా ఎన్నికల ముందు బీజేపీ నాయకులు వరదల పేరుతో వెలుపలికి వచ్చి నీచమైన రాజకీయాలు చేస్తున్నారని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకుల జోలికి వస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. ఇటీవల కురిసిన వర్షాలకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పలు కాలనీలలో వరదల పేరుతో పర్యటించిన కొందరు బీజేపీ నాయకులు ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను అనధికారికంగా ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తుండగా కార్పోరేటర్ రమ్యాసతీష్, నాయకులు రఘువర్ధన్ రెడ్డి, స్థానికులతో పాటు తదితరులు అడ్డుకోగా జేసీబీలతో వచ్చిన బీజేపీ నాయకులు కార్పోరేటర్‌తో పాటు రఘువర్ధన్ రెడ్డిపై శుక్రవారం దాడి చేశారు. ఈ ఘటన నేపథ్యంలో పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించిన పాలకవర్గ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు బీజేపీ నాయకుల తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా కార్పోరేటర్లు మాట్లాడుతూ వరదల పేరుతో వచ్చిన బీజేపీ నాయకుల వీధి రౌడీలుగా ప్రవర్తించారన్నారు. అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో వేసిన రోడ్డును, మంచినీటి, డ్రైనేజీ లైన్లను బీజేపీ నాయకులు ధ్వంసం చేసేందుకు కుట్ర చేశారన్నారు. వరదల పేరుతో నీచమైన రాజకీయాలు చేస్తున్న బీజేపీ నాయకులను ప్రజలు తన్ని తరుమేస్తారన్నారు. మహిళా కార్పోరేటర్ అనికూడా చూడకుండ అమానుషంగా ప్రవర్తించారని కార్పోరేటర్ రమ్యా భర్త బండి సతీష్ అవేధన వ్యక్తం చేశారు. ప్రజల మద్దతు లేని బీజేపీ నాయకులు బీఆర్ఎస్ నాయకులపై బౌతిక దాడులకు దిగుతున్నారన్నారు. దాడికి గురైన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వరదల పేరుతో కాలనీల్లో ప్రవేశించిన బీజేపీ నాయకులు అనధికారికంగా రోడ్డును తొలగించడంను స్థానిక ప్రజలతో కలిసి అడ్డుకున్నందుకు తమపై దాడి చేశారన్నారు. దాడి చేసిన వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేశామని, అకారణంగా తమపై దాడి చేయడంతో పాటు తమ కాలనీల్లో రోడ్లను, తాగునీటి, డ్రైనేజీలైన్లను జేసీబీల సాయంతో ధ్వంసం చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్, కౌడే పోచయ్య, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఏంపల్ల ఆనంత రెడ్డి, బండి రమ్య సతీష్ గౌడ్, నాయకులు బండారి రవీందర్, లేతాకుల రఘుపతి రెడ్డి, శ్రీధర్ రెడ్డి, జావీద్ ఖాన్, ఏనుగు మనోరంజన్ రెడ్డి, బండి శ్రీరాములు, బలరాం, జోగిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, బీఆర్ఎస్ నాయకులు సామల సాయిలు, కర్రె కుమార్, వెంకటేష్, మధు తదితరులు పాల్గొన్నారు.




# గ్రామాలకు విస్తరించిన సైబర్ నేరాలు

**జయభేరి, హైదరాబాద్ :**

సైబర్ క్రైం అనగానే మొదట గుర్తుకు వచ్చేది ఝార్ఖండ్ లోని జంతారా.. రాజస్థాన్ లో భరత్ పూర్. ఈ ఊర్లలో సైబర్ క్రైం నేరాలు కులవృత్తుల్లా చేస్తుంటారు. కుటుంబంలోని అందరూ కలిసి ఈ నేరాలకు పాల్పడుతుంటారు. నిర్మల్ లోని స్థానికులు అందరూ కలిసి బొమ్మలు తయారు చేస్తుంటారో, ఇంటింటికి కొయ్య బొమ్మల దుకాణాలు ఎలా ఉంటాయో.. జంతారా, భరత్ పూర్ ఊర్లలోనూ ఇంటింటికి సైబర్ క్రైం నేరగాళ్లు ఉంటారు. దేశంలో జరిగే అత్యధిక ఆన్ లైన్ మోసాల సూత్రధారులు, పాత్రధారులు ఇక్కడి నుంచే ఉంటారు. అంతగా ఈ ప్రాంతాలు సైబర్ నేరాలకు ఫేమస్ అయ్యాయి. అలాంటి తరహాలోనే తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లోనూ సైబర్ నేరగాళ్లు పురుడుపోసుకుంటున్నట్లు అధికారులు చెబుతున్నారు. టెక్నాలజీపై పట్టు సాధించి.. సాంకేతిక తెలియని వారిని లక్ష్యంగా చేసుకుని లక్షలు, కోట్లలో కాజేస్తున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి.రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 20 వేల మందికిపైగా ప్రజలు మోసం చేసి.. దాదాపు 30 లక్షల రూపాయలు కాజేసిన 3 ముఠాలను తెలంగాణలోని సిద్దిపేట పోలీసులు అరెస్టు చేశారు. ఈ ముఠా సభ్యులు గ్రామీణ ప్రాంతాల్లో ఉంటూ ఈ నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసు అధికారులు గుర్తించారు. సిద్దిపేట కమిషనరేట్ పరిధిలోని బేగంపేట పోలీసులు ఈ సైబర్ క్రైమ్ మోసగాళ్లను అరెస్టు చేశారు. వీరు.. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వేల మందిని మోసగించినట్లు గుర్తించారు. న్యూడ్ వీడియోలు, ఫోటోలు, సెక్స్ చాట్ లు చేస్తూ నేరాలకు పాల్పడుతున్నారు. వీరి టార్గెట్ అంతా సోషల్ మీడియాను ఎక్కువగా వాడుతున్న పురుషులే. మహిళల పేర్లతో ఫేక్ అకౌంట్లు క్రియేట్ చేస్తారు. ఆకట్టుకునే ఫోటోలను ప్రొఫైల్ పిక్‌గా పెడతారు. వాటిని చూసి ఫ్రెండ్ రిక్వెస్టులు పంపిన వారిని అలాగే వీరు మరికొందరికి పంపి క్రమంగా ముగ్గులోకి దించుతారు. పోలీసులు పట్టుకున్న వారిలో ఒక ముఠాలో ముగ్గురు డిగ్రీ విద్యార్థులు కాగా, మరొకరు మొబైల్ ఫోన్ దుకాణంలో పని చేసే వ్యక్తి ఉన్నారు. నలుగురు సభ్యులు కలిగిన రెండో ముఠాలో ఇద్దరు డిగ్రీ విద్యార్థులు, గ్రాడ్యుయేట్ గా మారిన రైతు, ప్రైవేట్ ట్రావెల్స్ యజమాని ఉన్నారు. ఈ రెండు ముఠాలు సుమారు మూడేళ్లుగా ఈ నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. షేర్ చాట్ యాప్ లో మహిళల పేర్లతో నకిలీ ప్రొఫైళ్లు సృష్టించారు. పురుషులతో స్నేహం చేస్తారు. తర్వాత వారితో చాటింగ్ మొదలుపెడతారు. వారికి న్యూడ్ ఫోటోలు, వీడియోలు పంపిస్తారు.

వీడియో కాల్స్, నార్మల్ కాల్స్ చేస్తే కట్ చేసి ఏదో సాకు చెప్పి తప్పించుకుంటారు. పదే పదే కాల్ చేసే వారిని బ్లాక్ చేస్తారు. న్యూడ్ వీడియో కాల్ మాట్లాడాలంటే 500 నుంచి వెయ్యి రూపాయల వరకు వసూలు చేస్తారు. అలా దాదాపు 19 వేల మందిని మోసం చేసి దాదాపు 30 లక్షల వరకు కాజేసినట్లు పోలీసులు చెబుతున్నారు. జూన్ 20వ తేదీన ఇద్దరు సభ్యుల ముఠాను సిద్దిపేట జిల్లా బేగంపేటకు చెందిన పోలీసులు పట్టుకున్నారు. వీరు 5 వేల మందిని మోసం చేసి రూ. 9 లక్షలు కాజేసినట్లు పోలీసులు తెలిపారు. వీరు కూడా సోషల్ మీడియా ద్వారా పురుషులతో చాటింగ్ చేస్తారు. క్రమంగా వారికి న్యూడ్ ఫోటోలు పంపడం మొదలుపెడతారు. తర్వాత న్యూడ్ వీడియో కాల్ మాట్లాడదామంటూ ఉసిగొల్పుతారు. బాధితులు అదంతా నిజమని నమ్మి వీడియో కాల్స్ లో వస్త్రాలు తొలగించేదంతా స్క్రీన్ రికార్డు చేస్తారు. తర్వాత డబ్బులు డిమాండ్ చేస్తారు. డబ్బులు ఇవ్వకపోతే వారి న్యూడ్ వీడియోలను తెలిసిన వారికి, బంధువులకు పంపిస్తామని బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేస్తారు. ఈ ఇద్దరు సభ్యుల ముఠాలో ఒకరు కాలేజీ డ్రాపవుట్ కాగా, మరొకరు డ్రైవర్.



# ఇప్పుడు మైనార్టీలకు లక్ష పథకం


**జయభేరి, హైదరాబాద్ :**

మైనార్టీలందరికీ రూ.లక్ష ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే ఇందుకు సంబంధించిన దరఖాస్తు తేదీలు, అర్హతలను ప్రకటించారు అధికారులు. ఎన్నికల వేళ అన్ని వర్గాలను ఆకర్షించేలా తెలంగాణ సర్కార్ సరికొత్త పథకాలను ప్రకటిస్తోంది. ఇప్పటికే బీసీలలోని చేతి వృత్తులకు లక్ష సాయం ఇస్తుండగా... మైనార్టీలకు కూడా ఇదే తరహా స్కీమ్ ను ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఇందుకు సంబంధించిన కీలక అప్డేట్ ఇచ్చారు అధికారులు. దరఖాస్తు చేసుకోవాల్సిన తేదీలతో పాటు.... అర్హతలను వెల్లడించారు. పారు.ఈ లక్ష రూపాయలకు సంబంధించిన దరఖాస్తులు...జులై 31, 2023వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఆగస్టు 14వ తేదీని తుది గడువుగా నిర్ణయించారు. ఆన్ లైన్ విధానంలోనే అప్లికేషన్స్ స్వీకరిస్తారు. బ్యాంకులతో సంబంధం లేకుండా అర్హులైన మైనార్టీలందరికీ ఏకమొత్తంగా గ్రాంట్‌గా అందజేయనున్నారు.

**అర్హతలు:** ముస్లింలకు మైనార్టీ ఆర్థిక సహకార సంస్థ నుంచి ఈ సాయాన్ని అందిస్తారు. ఇతర మైనార్టీలకు క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ నుంచి ఆర్థిక సహాయం అందజేయనున్నారు. ఈ పథకానికి 21 నుంచి 55 ఏండ్ల లోపు వారు అర్హులు. వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలకు మించకూడదు. కుటుంబంలో ఒక్కరికి మాత్రమే ఈ స్కీమ్వర్తిస్తుంది. దరఖాస్తులు ప్రారంభం 31 జులై , 2023. దరఖాస్తులకు తుది గడువు ఆగస్టు 14,2023. కలెక్టర్ల నేతృత్వంలోని జిల్లా మానిటరింగ్, స్క్రీనింగ్ కమిటీ లబ్ధిదారులను ఎంపిక చేస్తుంది. ఆ జాబితాకు కలెక్టర్లు సంబంధిత జిల్లా మంత్రుల ఆమోదం పొందాల్సి ఉంటుంది. మైనార్టీలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు, ఈ స్కీమ్ ను ప్రకటిస్తున్నట్లు తెలంగాణ సర్కార్ తెలిపింది.

# కుల మతాలకు అతీతంగా.. పండుగ మొహరం

## ఫీర్ల ఊరేగింపులో పాల్గొన్న మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాసురాది భాస్కర్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ



**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ పట్టణంలో మొహరం పండుగ సందర్భంగా శనివారం మేడ్చల్ పట్టణంలో నిర్వహించిన ఫీర్ల ఊరేగింపులో పాల్గొన్న మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాసురాది భాస్కర్ యాదవ్, మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ. ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ--- హిందూ, ముస్లింలు అందరూ కలిసి మత సామరస్యంతో జరుపుకునే పండుగ మొహరం పండుగ అని పేర్కొన్నారు. ఎప్పుడూ అందరూ సోదర భావంతో కుల, మతాలకతీతంగా పండుగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అందరూ కలిసి మెలిసి మొహరం పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలిపారు. ఫీర్ల పండుగ సందర్భంగా ప్రజలందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో మొహరం పండుగనీ జరుపుకుంటున్నారని వారందరికీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మొహరం పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ ఇబ్రహీం, అశోక్, మహ్మద్ షాకీర్, మహ్మద్ ఆబిద్, మహ్మద్ ఖాజా మొహియుద్దీన్, సయ్యద్ సహీద్, మహ్మద్ సాబేర్, షేక్ జహంగీర్, అంజత్, సయ్యద్ అఖిల్, మహ్మద్ రంజు, మహ్మద్ ఫెరోజ్, శంకర్, వినయ్, బబ్లూ, షేక్ అర్షద్,మహ్మద్ ఆమీర్, షేక్ అన్ను, మహ్మద్ సోహెల్, మహ్మద్ అబ్దుల్, మహ్మద్ అష్రఫ్, మహ్మద్ ఉమేద్, మేడ్చల్ పట్టణ ప్రజలు, మైనారిటీ సభ్యులు, మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కమిషనర్ బదిలీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

## ప్రజల కోసం పనిచేసే అధికారులను బదిలీ చేసి లాలుచి పనులకు పాల్పడ్డారు
## పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో టిఆర్ఎస్ పార్టీ నాయకులకు అనుకూలంగా పనిచేసే అధికారులకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారు. ప్రజల కోసం పని చేసే అధికారులను బదిలీ చేసి లాలూచి పనులకు పాల్పడుతున్నారు. నిజాయితీగా పనిచేస్తున్న పీర్జాదిగూడ కమిషనర్ ను బదిలీ చేసిన విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి. కమిషనర్ వచ్చి కేవలం రెండు నెలలు కాగా ప్రజల కోసం పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకున్నడు. అవినీతి అక్రమాలను అడుగడుగునా అడ్డుకుంటూ నిర్మొహమాటంగా పనిచేస్తున్న అధికారిపై టిఆర్ఎస్ పార్టీ చెందిన మేయర్, కార్పొరేటర్లు మూకుమ్మడిగా కమిషనర్ పై ఎదురుదాడికి దిగి బదిలీ చేయించారని, రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారని తుంగతుర్తి రవి అన్నారు. ఎలాంటి కారణాలు చూపకుండా, ఏ ప్రాతిపదికదన కమిషనర్ ను బదిలీ చేశారని, ప్రజలకు తెలిపాలని డిమాండ్ చేశారు. గులాబీ నేతల మోచేతి నీళ్లు తాగే అధికారులను కార్పొరేషన్ పరిధిలో ఎక్కువ రోజులు ఉంచి, నిజాయితీగల పనిచేసే అధికారులను వెనువెంటనే బదిలీ చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించని చేతకాని టిఆర్ఎస్ ప్రభుత్వంతో తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, కనీసం అడ్మినిస్ట్రేషన్ వ్యవస్థ సక్రమంగా ఉండడం కారణంగా వ్యవస్థ నడుస్తుందని అన్నారు. చివరకు ఆ అడ్మిషన్ వ్యవస్థ పై కూడా టిఆర్ఎస్ నేతలు దాడి చేయడం దారుణమని తుంగతుర్తి రవి అన్నారు. కార్పొరేషన్ పరిధిలో ఇకపై ఇదే విధానాన్ని కొనసాగిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



# ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ గా కే కవిత

**జయభేరి, మేడిపల్లి :**

ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ గా ఆర్మూరు డిపో మేనేజర్ కే కవిత శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ గా విద్యులు నిర్వహించిన ఎన్ ఈసు గత నెల పదవి విరమణ పొందడంతో ఆయన స్థానంలో ఆర్మూరు డిపో మేనేజర్ గా పనిచేసిన కే. కవిత శుక్రవారం పదవీ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ.. ప్రయాణికుల రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడంతోపాటు సంస్థ ఆదాయాన్ని పెంపొందించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. సిబ్బంది సమయపాలన పాటించడంతోపాటు ప్రయాణికుల వద్ద మర్యాదగా ప్రవర్తించేలా ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఆనందరావు, అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) సుబ్రమణ్యం, డిప్యూటీ సూపరిండెంట్ (ఫైనాన్స్) అశోక్ కుమార్ డిప్యూటీ సూపరిండెంట్ (పర్సనల్) సత్యన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మిస్సింగ్ పాలిటిక్స్

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ రాజకీయాల్లో ఆరోపణలు, ప్రత్యారోపణు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. వానలు, వరదలు వచ్చినా ప్రజల్ని పట్టించుకోవడం లేదని ఒకరిపై ఒకరు వాంటెడ్ పోస్టర్లు ఊరంతా అతికిస్తున్నారు. టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మిస్సింగ్ అంటూ మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో మొదట పోస్టర్లు వెలిశాయి. ఆ పోస్టర్లపై ఎవరి పేరూ లేదు. బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు వాటిని వైరల్ చేశారు. మల్కాజ్‌గిరి ఎంపీ మిస్సింగ్.. 2020 వరదలు వచ్చినప్పుడు రాలేదు.. 2023లో వారం నుంచి వర్షాలు కురుస్తున్న రాలేదు.. మల్కాజ్‌గిరి ఎంపీ, తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కనబడుటం లేదని నియోజకవర్గంలో పోస్టలర్లు వెలువడటం హాట్ టాపిక్ గా మారింది. హైదరాబాద్ నగరంలో వరదలకు ప్రతి కుటుంబానికి 10వేలు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు నిరసనలు చేస్తుంటే.. అసలు ఒక ఎంపీగా ఎప్పుడు అయినా నియోజవర్గానికి వచ్చారా..? అంటూ మల్కాజ్‌గిరి అంతటా రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తూ పోస్టర్లు పెట్టడం ఆసక్తిగా మారింది.రాష్ట్రంలోని పలు జిల్లాలతోపాటు.. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వీటి ప్రభావంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. దీంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. అయితే, రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగరంలో ఉంటూ నియోజవర్గానికి రాకపోవడాన్ని స్థానికులు తప్పుబడుతున్నారు.అయితే, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా విపక్షాలు విమర్శలు మాని ప్రజలకు సహాయం చెయ్యాలని కౌంటర్ ఇవ్వడం.. ఆ వెంటనే పోస్టర్లు వెలవడం పట్ల బిఆర్ఎస్ హస్తమే అయి ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఏది ఎలా ఉన్నా మా నాయకుడు కనపడటం లేదు.. అనే పోస్టర్లు వెలువడటం తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఇప్పుడు ఇంట్రెస్టింగ్ టాపింగ్ గా మారింది.

# కడెం ప్రాజెక్టుకు 73 ఏళ్లు..

## ముందుకు సాగని కుప్టీ ప్రాజెక్ట్

**జయభేరి, అదిలాబాద్ :**



దేంజర్ జోన్ లో కడెం ప్రాజెక్ట్ అంటూ రెండు రోజులుగా వార్తలు వింటున్నాం. అసలు ఈ ప్రాజెక్ట్ కు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది..? ఈ డ్యామ్ ను ఎప్పుడు కట్టారు..? అసలు కడెం డ్యామ్ చరిత్ర ఏంటో చూద్దాం..._? కడెం ప్రాజెక్ట్.... గత రెండు మూడు రోజులుగా ఈ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. సోషల్ మీడియాలో కూడా భారీగా వీడియోలు దర్శనమిస్తున్నాయి. డేంజర్ బెల్స్, డేంజర్ జోన్ లో కడెం అన్న వార్తలు ప్రధానంగా వచ్చాయి. గతేడాది వరదలు వచ్చినప్పుడు కూడా ఇదే పరిస్థితి ఉంది. ఈసారి అయితే ఓ దశలో గేట్లపై నుంచి నీళ్లు రావటంతో అధికారులు కూడా పరుగులు తీసిన సీన్ కనిపించింది. కొన్ని గేట్లు కూడా పని చేయకపోవటం కూడా చూశాం. వరదలు వచ్చిన ప్రతిసారి కూడా కడెం ప్రాజెక్ట్ చర్చనీయాంశంగా మారుతోంది. అసలు ఈ ప్రాజెక్ట్ ను ఎప్పుడు కట్టారు..? ఏ ఉద్దేశ్యంతో నిర్మించారు..? గేట్లు తెగిపోయి... ప్రాజెక్ట్ కూలిపోయే పరిస్థితి ఎందుకు వస్తోంది.. అసలు కడెం ప్రాజెక్ట్ చరిత్ర ఏంటో తెలుసుకుందాం.కడెం డ్యామ్ ను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ ప్రాంతంలోని పెద్దూరు గ్రామం వద్ద నిర్మించారు. నిజానికి 1944లోనే నిజాం ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ కు సంబంధించి ప్రతిపాదనలను సిద్ధం చేసింది. గోదావరి నదికి ఇది ఉపనదిగా ఉంటుంది. 1949లో పనులు ప్రారంభం కాగా... 1958లో పూర్తి అయింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్, మంచిర్యాల వంటి ప్రాంతాలకు సాగునీరు అందించే ఉద్దేశ్యంతో దీన్ని నిర్మించారు. దీనిని గోదావరి ఉత్తర కెనాల్ ప్రాజెక్ట్ గా కూడా పిలుస్తారు. అంతేకాకుండా కడెం నారాయణరెడ్డి ప్రాజెక్ట్ అని కూడా అంటారు. దీన్ని నిర్మించినప్పుడు నీటి సామర్థ్యం 5.5 టీఎంసీలు కాగా... 9 గేట్లు ఉండేవి. అయితే 1958 సంవత్సరం ఆగస్టులో వచ్చిన భారీ వరదల దాటికి ప్రాజెక్ట్ భారీగా దెబ్బతిన్నది. 5 లక్షలకు పైగా క్యూసెకుల వరద రావటంతో గేట్లు కూడా తెగిపోయాయి. ఆ తర్వాత ప్రభుత్వం మరమ్మత్తులు చేపట్టింది. ప్రాజెక్ట్ ఎత్తు పెంచింది. డ్యామ్ సామర్థ్యాన్ని 7 టీఎంసీలకు పెంచుతూ... 18 గేట్లు ఏర్పాటు చేశారు.ఎడమ, కుడి కాలువల ద్వారా అనేక మండలాలకు నీరును అందిస్తుంది ఈ ప్రాజెక్ట్. కడెం, జిన్నారం, దండేపల్లి, లక్సెట్టిపేట, మంచిర్యాల మండలాలకు ప్రధానంగా లబ్ధి చేకూరుతుంది. ఈ ప్రాజెక్ట్ నుంచి వచ్చే నీరు... 6 కిమీ దాటిని తర్వాత గోదావరిలో కలిసిపోతుంది. దాదాపు ఈ ప్రాజెక్ట్ 69 వేల ఎకరాలు సాగు అవుతున్నాయి. ఇక 1995లో కూడా కడెం ప్రాజెక్ట్ కు భారీగా వరద వచ్చింది.డ్యామ్ రెండువైపుల కోతకు గురైంది. 6 లక్షల క్యూసెకులకు పైగా వరద నీరు రావటంతో... డ్యామ్ కూలిపోతుందేమో అని భావించారు. మోటర్లు కూడా పూర్తిగా మునిగిపోయాయి. కానీ వరద ఉద్ధృతి తగ్గటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. 2022లో వచ్చిన వరద సమయంలో కూడా కడెం ప్రాజెక్ట్ ప్రమాదం నుంచి బయటపడింది. మోటర్లు పూర్తి మునిగిపోయాయి. ప్రాజెక్ట్ గేట్లు తెరుచుకోలేదు. వరద ఉద్ధృతికి గేట్లు తెగిపోతాయని అనుకున్నారు. కానీ వరద నీరు తగ్గటంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. నిజానికి ప్రాజెక్ట్ నిర్వహణ కూడా అధికారులకు సవాల్ గా మారింది. పొచ్చెర, కుంతాలతో పాటు అడవుల్లో ఉన్న చాలా వాగుల నుంచి ఈ ప్రాజెక్ట్ కు ప్రధానంగా నీరు వస్తుంటుంది. అయితే పై నుంచి ఎంత నీరు వస్తుందనే దానిపై ఎలాంటి అంచనాలు ఉండవు. దీంతో ప్రాజెక్ట్ కు ఏ సమయంలో ఎంత వరద ఉంటుందనేది అంచనా వేయటం అధికారులకు ఇబ్బందికరంగా మారింది. మరోవైపు గేట్ల నిర్వహణపై కూడా ఫోకస్ చేయకపోవటం కూడా ప్రస్తుత పరిస్థితులకు కారణంగా మారింది. ప్రతి ఏడాది కూడా అరకొరగా నిధులు ఇవ్వటం అవి కాస్త... పైపై పనులకే సరిపోతున్నాయి. పూర్తిస్థాయి మరమ్మతులకు సరిపడా నిధులు కేటాయించకపోవడంపై కూడా విమర్శలు తలెత్తున్నాయి.కడెం ప్రాజెక్ట్ పరిస్థితిపై ప్రభుత్వం కూడా దృష్టిపెట్టింది. గతంలో స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా మాట్లాడారు. కుప్టీ దగ్గర ప్రాజెక్ట్ నిర్మిస్తామని చెప్పారు. 5 టీఎంసీలతో కుప్టీ ప్రాజెక్ట్ పూర్తి చేస్తే... కడెం ప్రాజెక్ట్ కు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. అందుకు అనుగుణంగానే 2015లోనే శంకుస్థాపన చేశారు. మొదట్లో రూ.900 కోట్లతో నిర్మాణ అంచనా వ్యయం ఉండగా.. సవరించిన డీపీఆర్ అంచనా ప్రకారం రూ. 1100 కోట్లకు పెంచింది సర్కార్. ఈ ప్రాజెక్ట్ పూర్తైతే 18 వేల ఎకరాల సాగునీరు అందుతుంది. దీంతో పాటు మూడు మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, బోథ్, బజార్హత్నూర్, ఇచ్చోడ, నేరడిగొండ, కడెం మండలాలకు నిరంతరం తాగునీటి సదుపాయాన్ని కల్పించవచ్చు. ఈ ప్రాజెక్ట్ పనులు అలాగే ఉండటం పట్ల స్థానికుల్లో తీవ్ర వ్యతిరేకత కూడా ఉంది. ఈ ప్రాజెక్ట్ ను పూర్తి చేసి... కడెం ముంపు నుంచి కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# నిండు కుండల్లా సాగర్ ప్రాజెక్టులు

**జయభేరి, నిజామాబాద్ :**



తెలంగాణలో భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టులకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. ఎగువన కురుస్తున్న వర్షాలకు భారీ వరద వస్తుండటంతో శ్రీరాంసాగర్ 26 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఇక గోదావరిపై ఉన్న ప్రాజెక్టులన్నీ నిండుకుండల్లా మారిపోయాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు... గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇందులో భాగంగా... నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లను ఎత్తారు. సుమారు 2,22,216 క్యూసెక్కుల నీరు వస్తుండడంతో డ్యాం అధికారులు ముందుజాగ్రత్తగా 26 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి సామర్థ్యం 90 టీఎంసీలు( 1091 అడుగులు నీటిమట్టం) కాగా.. ప్రస్తుతం 75 వేల టీఎంసీల ( 1087.7 అడుగుల నీటిమట్టం) నీరు ఉంది. ప్రాజెక్టులోకి వరద మరిత పెరిగే అవకాశం ఉంది.మరోవైపు నిజాంసాగర్ ప్రాజెక్టు కు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. నాలుగు గేట్లు ఎత్తి నీటిని కిందికి విడుదల చేస్తున్నారు. 26,800 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 1405 అడుగులు కాగా ప్రస్తుతం 1403 అడుగుల వరకు నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టు నీటి నిలువ సామర్థ్యం 17.802 టీఎంసీలు కాగా ప్రస్తుతం 14.568 టీఎంసీల నీరు నిలువ ఉందని అధికారులు తెలిపారు. పరివాహక ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. లోయర్ మానేరు జలాశయానికి భారీగా వరద చేరింది. ఎల్ఎండీ పూర్తి స్థాయి నీటిమట్టం 24.034 టీఎంసీలు కాగా ప్రస్తుతం 16 టీఎంసీల నీరు ఉంది.రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు వరద బాధిత ప్రాంతాలలో ముమ్మరంగా సహాయ, పునరావాస కార్యక్రమాలు చేపట్టాలని సీఎస్ శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆదేశాల మేరకు భారీ వర్షాలు, వరదల జిల్లాల్లో చేపట్టిన సహాయ, పునరావాస చర్యలు, ముందు జాగ్రత చర్యలపై సీఎస్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఖమ్మం పట్టణానికి వెంటనే ఒక ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని, బూరుగుంపాడు కు హెలీకాప్టర్ ను వెంటనే పంపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన ఆదేశాల మేరకు వెంటనే ఈ బృందాలను పంపిస్తున్నామని తెలియచేసారు. వరద పీడిత ప్రాంతాలలతోపాటు ప్రయాణికులు చిక్కుకున్న రైల్వే స్టేషన్లు, బస్టాండులు, రహదారులలోనూ సహాయ కార్యక్రమాలను చేపట్టాలని స్పష్టంచేశారు. జిల్లాలకు అవసరమైన బ్లాంకెట్లు, దుప్పట్లు, అదనపు మందులను పంపించడం జరుగుతుందని తెలిపారు.గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఇప్పటివరకు జిల్లా కలెక్టర్లు జిల్లా ప్రభుత్వ యంత్రాంగం మొత్తం సమష్టిగా కృషి చేశారని అభినందించారు. అదేమాదిరిగా రానున్న రోజుల్లో కూడా జిల్లాలో అన్ని శాఖల అధికారులతో టీమ్ వర్క్ చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్లు, సీపీ, ఎస్.పి.లు జిల్లా కేంద్రంలో ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. భారీ వర్షాలు, వరదల వల్ల చేపట్టాల్సిన ముందుజాగ్రత్త చర్యలపై, ప్రధానంగా జలపాతాలు, మత్తడి పోసే చెరువుల వైపు వెళ్లకుండా ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని అన్నారు.జిల్లాల్లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, జిల్లా ఆసుపత్రులు, ప్రయివేటు ఆసుపత్రులన్నీ 24 గంటలు తెరచి ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 108 గ్రామాల నుండి 10,696 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని వెల్లడించారు. భూపాలపల్లి జిల్లాలోని మోరంచపల్లి గ్రామం నుండి 600 మందిని, పెద్దపల్లి జిల్లా మంథని లోని గోపాల్ పూర్ లో ఇసుక క్వారీ లో చిక్కుకున్న 19 మంది కార్మికులను సురక్షిత ప్రాంతాలకు తరలించామని సి.ఎస్ వెల్లడించారు. మోరంచపల్లి లో ఆరుగురిని ఆర్మీ హెలీకాప్టర్లద్వారా తరలించామని వివరించారు. వివిధ జిల్లాల కలెక్టర్ల నుంచి వచ్చిన విజ్ఞాపనలు మేరకు ఎన్డీఆర్ఎఫ్ తోపాటు ఇతర సహాయక బృందాలను పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మరో నాలుగు హెలికాప్టర్లు, 10 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపాల్సిందిగా కోరామని, ఇప్పటికే కొన్ని ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వస్తున్నాయని వెల్లడించారు.

# బీజేపీ నిరసన

**జయభేరి, మదనపల్లె :**

అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఉన్నవి దేవాలయాలా లేక చెత్తవేసే డంపింగ్ యార్డులా అంటూ బిజెపి నాయకులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నేడు మదనపల్లె పట్టణంలోని వెంకటరమణ స్వామి ఆలయం ఎదుట బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి ఆనంద్, జర్మనీరాజు, వేణుగోపాల్, హరికృష్ణ, భవానీ, నాని, కిరణ్, శబరీష్, మల్లెనాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయల నుండి వచ్చే ఆదాయం తప్ప ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత గురించి ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. పథకం ప్రకారం హిందువులను ఆలయాలకు దూరం చేస్తున్నారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ వర్గానికి చెందిన స్మాశానాల్లో వందలాది వీధి దీపాలు ఏర్పాటు చేసి, పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకునే అధికారులు ఎందుకు దేవాలయాల వద్ద నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. అనంతరం దేవాదాయ శాఖ ఇఓ రమణకు, మునిసిపల్ ఆర్ఓ నాగేశ్వరరావుకు వినతిపత్రాలు అందజేశారు.

# కేసీఆర్ తో కిషన్ రెడ్డి లోపాయికారి ఒప్పందాలు

## కిషన్ రెడ్డిపై జిట్టా బాలకృష్ణారెడ్డి తీవ్ర వ్యాఖ్యలు

**జయభేరి, హైదరాబాద్ :**





బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిపై ఆ పార్టీ బహిష్కృత నేత జిట్టా బాలకృష్ణారెడ్డి తీవ్ర ఆరోపణలు చేసారు. కిషన్ రెడ్డిని అచ్చి సమైక్యవాదిగా అభివర్ణించారు. కేసీఆర్ ఆదేశాలతోనే కిషన్ రెడ్డి నన్ను బీజేపీ నుంచి సస్పెండ్ చేశాడని ఆరోపించారు. పార్టీలో మరో నాయకుడు ఎదగొద్దనేది కిషన్ రెడ్డి ఆలోచన. ఎన్నికల తర్వాత ఇతర పార్టీలను చీల్చి తెలంగాణలో అధికారంలోకి రావాలని బీజేపీ ప్లాన్ చేస్తోంది. బీఆర్ఎస్ తో లోపాయికారి ఒప్పందంలో భాగంగానే కిషన్ రెడ్డికి బీజేపీ అధ్యక్ష పదవి వచ్చింది. భద్రాచలం రాముడి గుడిని అభివృద్ధికి చేయలేని సిగ్గు శరం లేని మంత్రి కిషన్ రెడ్డి. కుట్రలో భాగంగానే బీజేపీని బలోపేతం చేసిన బండి సంజయ్ ను అధ్యక్ష బాధ్యత నుంచి తప్పించారు. మీడియాకు లీకులిచ్చి..స్వయంగా ఈటల రాజేందర్ బీజేపీని బలహీన పరిచాడు. అమిత్ షా, జేపీ నడ్డాలను తిట్టిన రఘునందనరావును కిషన్ రెడ్డి సంకలో పెట్టుకుని తిరుగుతున్నాడు. నన్ను సస్పెండ్ చేసేకంటే ముందు రఘునందనరావు, ఈటల, ఏ.చంద్రశేఖర్, రవీందర్ నాయక్ లను సస్పెండ్ చేయాలి. బీఆర్ఎస్ విషయంలో మోదీ, అమిత్ షాలు కల్లబొల్లి మాటలు చెప్పున్నారు. కేసీఆర్ తో ఒప్పందంలో భాగంగానే కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డిని మునుగోడులో బలిపశువును చేశారు. లోపాయికారి ఒప్పందంలో భాగంగానే కవిత లిక్కర్ స్కాం కేసు నిర్వీర్యం అయింది. మూడు పర్యాయాలు పార్టీని నిర్వీర్యం చేసిన కిషన్ రెడ్డికి అధ్యక్ష బాధ్యతలివ్వటం దేనికి సంకేతం ? బీజేపీని హైదరాబాద్ కే పరిమితం చేసిన ఘనత కిషన్ రెడ్డిదే. హిందుత్వ పార్టీగా చెప్పుకునే బీజేపీ రాజసింగ్ పై సస్పెన్షన్ ఎందుకు ఎత్తివేయటం లేదని అయన ప్రశ్నించారు.



# రాష్ట్ర ప్రజల శాపంగా కాంగ్రెస్ పార్టీ

**జయభేరి, గజ్వేల్ :**

సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని మంత్రి హరీశ్ రావు శనివారం ప్రారంభించారు. మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ బీజేపీ రైతు వ్యతిరేక చట్టాలు, వేలాది మంది రైతుల చావుకు కారణమైంది. మూడు గంటల కరెంటు చాలని తెలంగాణ ప్రజల శాపంగా కాంగ్రెస్ పార్టీ మారిందని ఆయా బీజేపీ, కాంగ్రెస్ పార్టీ తీరుపైమండిపడ్డారు. మూడు పంటలు పండాలనే కేసీఆర్ ను కడుపులో పెట్టి చూసుకుందామని ఎవరూ తెలంగాణ ప్రజా సంక్షేమం పై ముందు చూపుతో వ్యవహరిస్తున్నారో.. ప్రజలు మీరే ఆలోచన చేయాల. మాజీ సీఎం చంద్రబాబు నాయుడు శిష్యుడు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి శిష్యుడు బీజేపీ కిషన్ రెడ్డిలు తెలంగాణ ప్రజలను మోసం చేసే పనిలో పద్దారని, సద్దితిన్న రేవు తలవాలని సీఎం కేసీఆర్ ను నిండు మనస్సుతో దీవించాలని కోరారు. ఓవైపు తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమైక్యాంధ్ర మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి చెప్పినట్లు వింటున్నారని, మరోవైపు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాజీ సమైక్యాంధ్ర సీఎం చంద్రబాబు గురువని ఆయన చెప్పినట్లు వింటున్నారంటూ.. వీరిద్దరితో మన తెలంగాణ బతుకులు ఆగమైతయని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సీఎంలైన చంద్రబాబు, కిరణ్ కుమార్ రెడ్డి ద్రోహులను అడ్డు పెట్టుకుని తెలంగాణ ఆత్మగౌరవాన్ని కుదువ బెట్టే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి హరీశ్ రావు ధ్వజమెత్తారు.

# లహరి కేసులో భర్త వల్లభ్ రెడ్డి అరెస్టు

**జయభేరి, హైదరాబాద్ :**

నల్గొండ రాజకీయ నాయకుడి రంగసాయి రెడ్డి కుమారుడు వల్లబ్ రెడ్డి ని మర్డర్ కేసులో అరెస్ట్ చేసామని నారాయణగూడ సీఐ శ్రీనివాసు వెల్లడించారు. శనివారం సీఐ శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. వల్లభ్, లహరి హిమాయత్ నగర్ లో లో నివాసం ఉంటారు. భార్య భర్తల మధ్య కొన్నిరోజులుగా మనస్పర్థలు వచ్చాయి. ఈ నెల 13 న రాత్రి లహరి ని వల్లభ్ తీవ్రంగా కొట్టాడరు. లహరి తలను గోడకు తలుపుకు బాదాడు. అహరి పొట్టలో కాలుతో బలంగా తన్నడం తో పొట్టలో రెండు లీటర్ల బ్లడ్ బ్లీడింగ్ జరిగింది. ఎవరికీ అనుమానం రాకుండా హార్ట్ ఎటాక్ పేరుతో ఆస్పత్రిలో అడ్మిట్ చేసాడు. గుండె పోటుతో చనిపోయినట్లుగా అందరిని నమ్మించాడు. 24 న భార్య దినకర్మ కు 10 వేల మందికి భోజనాలు పెట్టి ఏమి తెలియనట్లు నటించాడు. పోస్టుమార్టం రిపోర్ట్ లో మర్డర్ వ్యవహారం తేలింది. వల్లబ్ కొట్టడం తోనే లహరి చనిపోయినట్లు నిర్ధారణ అయింది. లహరి తలపై గాయాలు ఉన్నట్లు కనిపిస్తున్నా ఆమె తల్లిదండ్రులు న్న అనుమానం వ్యక్తం చేయలేదు. లహరి తల్లి తండ్రులను వల్లబ్ బెదిరించినట్లు అనుమానాలు వున్నాయి. వల్లబ్ నిందితుడు గా తేలడం తో అతనిపై సెక్షన్ 302 మర్డర్ , 201 సాక్షాల తారుమారు కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రేమండ్ తరలించాంమని అన్నారు.



# త్వరలో పర్మినెంట్ ఆర్టీవో ఎక్స్ టెన్షన్ ఆఫీస్

**ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కు యువత నుండి విశేష స్పందన**
**మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**

**జయభేరి, వేల్పూర్ :**

బాల్కొండ నియోజకవర్గ యువతి యువకుల కోసం ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించే కార్యక్రమంలో భాగంగా వేల్పూర్ మార్కెట్ కమిటి ప్రాంగణంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన స్లాట్ బుకింగ్,లెర్నింగ్ లైసెన్స్ అందజేసే ఆర్టీవో ఎక్సటెన్షన్ ఆఫీస్ సెంటర్ ను రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శనివారం ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్లు,స్లాట్ బుకింగ్ సిస్టమ్,లైసెన్స్ జారీ చేసే ప్రక్రియను పరిశీలించారు. అందుకు సంబంధించిన వివరాలు అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్లాట్ బుకింగ్ కోసం వచ్చిన యువకులతో మంత్రి ముచ్చటించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... బాల్కొండ నియోజకవర్గంలో త్వరలో పర్మినెంట్ ఆర్టీవో ఎక్సటెన్షన్ ఆఫీస్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని మంత్రి అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఆర్మూర్ కు వెళ్లాల్సిన పరిస్థితి ఉన్నదని నియోజకవర్గంలోని దూర ప్రాంతాల మండలాలు ప్రజలకు అది అసౌకర్యంగా ఉన్నదని అన్నారు. అందుకే బిఆర్ఎస్ తరుపున సొంత ఖర్చులతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ డ్రైవ్ చేపట్టామని తెలిపారు. బాల్కొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోంచి ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కు యువత నుండి విశేష స్పందన వస్తోందని,ఇప్పటికే సుమారు 7వేల మంది యువకులు లైసెన్స్ కోసం అప్లై చేసుకున్నారనీ తెలిపారు. ఆర్మూర్ ఆర్టీవో ఆఫీస్ వెళ్లే ఇబ్బందులు లేకుండా వేల్పూర్ లోనే ఎక్సటెన్షన్ ఆఫీస్ ఏర్పాటు చేసుకున్నమన్నారు. బాల్కొండ నియోజకవర్గానికి ఆర్టీవో ఎక్స్ టెన్షన్ కార్యాలయం కావాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను అడిగిన మూడు గంటల్లోనే దానికి సంబందించిన ఉత్తర్వులు జారీ చేశారన్నారు. రవాణా శాఖ మంత్రికి నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# నాగోల్ లో రేవంత్ రెడ్డి పర్యటన

**జయభేరి, హైదరాబాద్ :**

టీపీసీసీ అధ్యక్షుడు,ఎంపీ రేవంత్ శనవారం నాడు నాగోల్ మమతా నగర్ లో పర్యటించారు. కాలనీలో అసంపూర్తిగా ఉన్న నాలా పనులను పరిశీలించారు. నాలా పనుల్లో జాప్యానికి కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తవ్వి వదిలేసిన నాలా ప్రమాదకరంగా ఉందన్నారు. కాలనీ వాసులు ప్రమాదం బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వీలైనంత త్వరగా నాలా పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు.

ప్రభాత జయభేరి
jayabheridaily.com

# గడపగడప కార్యక్రమం 260 రోజు అంబాజీపేటలో ముగింపు

**జయభేరి, అంబాజీపేట :**

మాచవరం గ్రామపంచాయతీ పరిధిలో మెట్ల కాలనీలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని 260 రోజులతో పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ముగింపు పలికారు. తరువాత వ్యవసాయ మార్కెట్ యార్డ్‌వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు గౌరవం పెరిగేలా పదవులతో పాటు మహిళలకు అధిక ప్రాధాన్య ఇచ్చిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని అన్నారు 260 రోజు అంబాజీపేట లో ముగింపు కార్యక్రమానికి వైసీపీ కార్యకర్తలు నాయకులు ఎమ్మెల్యే చిట్టిబాబుకు గజమాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు వాసంశెట్టి చిన్నబాబు ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు వైస్ ఎంపీపీ నేతల నాగరాజు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు



# కుప్పకూలిన పాఠశాల భవనం

**జయభేరి, నల్లమాడ :**

శ్రీ సత్య సాయి జిల్లా నల్లమాడ మండలం బాపన కుంటలో ప్రభుత్వ పాఠశాల భవనం కుప్పకూలింది. ఘటన సమయంలో పాఠశాల భవనంలో విద్యార్థులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఎవరికి ఏ ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకునారు. నాడు నేడు నిధులు ఉన్న నూతన భవనం నిర్మించకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# రోడ్డు మరమ్మత్తులు చేపించిన మాదారం పోలీసులు

**జయభేరి, తాండూర్ :**

తాండూర్ రూరల్ సర్కిల్ మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోని లచ్చు పటేల్ గూడ కు నర్సాపూర్ నుండి వెళ్లే రోడ్డు కొద్ది రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దెబ్బతినడం తో రాకపోకలు నిలిచిపోయాయి. ఈరోజు నీటి ప్రవాహం కూడా తగ్గడం తో రోడ్డు మార్గం లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ప్రజల ప్రయాణానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది అని ప్రజల అవస్థలను గుర్తించి బెల్లంపల్లి ఏసీపీ సదయ్య ఆదేశాల తో తాండూర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు సూచనలు ప్రకారం , మాదారం ఎస్ఐ రాజశేఖర్, గ్రామ సర్పంచ్, విలేజ్ పోలీస్ మల్లేష్, ఫ్రెండ్లీ పోలీస్, కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ రోజున ప్రజలు అత్యవసర సమయాల్లో ఇబ్బందులకు గురికాకూడదు అని మానవతా దృక్పదం తో తాత్కాలిక మట్టి రోడ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలు తెలుసుకొని రోడ్డు మరమ్మత్తులు చేపించిన పోలీస్ అధికారులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపడం జరిగింది. అనంతరం తాండూర్ సీఐ మాట్లాడుతూ పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేసారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని తెలిపారు.ప్రస్తుతం వర్షం కొంచెం తగ్గుముఖం పట్టినప్పటికీ చెరువులు, నాళాలు, వాగులు నిండుగా ఉన్నాయి మరియు కొన్ని ప్రాంతాల లో కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు కొంతమంది పోలీస్ వారి హెచ్చరికలు, సూచనలు చేసిన పట్టించు కోకుండా వాహనాలతో వరద నీటి నుండి దాటడానికి ప్రయత్నం చేస్తున్నారు అట్టి చర్యలు ప్రమాదకరం.రేపు, ఎల్లుండి సెలవులు కావున చాలా మంది ఇతర ప్రాంతాల నుండి, స్థానిక ప్రజలు వరద నీరు ప్రవహించే ప్రాంతాలను చూడడానికి, చేపల వేటకు వచ్చే అవకాశం ఉంది కావున ముందస్తు ప్రజల భద్రత మరియు ప్రాణా రక్షణ ను దృష్టిలో పెట్టుకొని సాధారణ పరిస్థితి వచ్చే వరకు అక్కడికి ఎవరు ప్రజలు వెళ్లకూడదని ప్రజలు అందరు పోలీస్ వారికి సహకరించగలరు అని సీఐ కోరడమైనది.తాండూర్ సర్కిల్ పరిధిలోని ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు.

# 31న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

**జయభేరి, సూర్యాపేట :**

ఈ నెల 31న రాష్ట్రమంత్రివర్గ సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో సిపిఎస్ రద్దు గురించి చర్చించి, సానుకూల నిర్ణయం ప్రకటించాలని టి ఎస్ సి పి ఎస్ ఇ యూ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు శనివారం నాడు కోదాడలో పత్రికా ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఆర్థిక సామాజిక భద్రత, గ్యారెంటీ లేని సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ అమలు చేయాలని రాష్ట్రంలో 2 లక్షల మంది సిపిఎస్ ఉద్యోగ కుటుంబాలు గత 7 సంవత్సరాల నుండి అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో అనేక పోరాట ఉద్యమాలు చేస్తూ ప్రభుత్వాన్నీ కోరుతున్నారు. నెల 16 నుండి 31 వరకు టి ఎస్ సి పి ఎస్ ఇ యూ సారధ్యంలో రాష్ట్రంలోని 33 జిల్లాల లో పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర దిగ్విజయంగా నిర్వహించబడుతున్నది. కొద్ది నెలలలో రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇప్పుడున్న ప్రభుత్వమే సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ అమలు చేయాల్సిందే నని అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు వివిధ దశలలో పోరాట ఉద్యమాల ద్వారా డిమాండ్ చేస్తున్నా యి. ఉద్యోగుల స్నేహపూరిత ప్రభుత్వం అని చెప్పుకునే ,ధనిక రాష్ట్రంలో ఎన్నికలకు ముందే సిపిఎస్ ని రద్దుచేసి దక్షిణ భారతదేశంలో మొదటి రాష్ట్రంగా ఆదర్శంగా నిలవాలని, తుదనుగుణంగా ఈనెల 31న జరిగే మంత్రివర్గ సమావేశంలో సానుకూల నిర్ణయం తీసుకొని ప్రకటించాలని కోరారు.

# కడెం ప్రాజెక్ట్ ను పరిశీలన

**జయభేరి, నిర్మల్ :**

నిర్మల్ జిల్లా లోని కడెం ప్రాజెక్టును సెంట్రల్, స్టేట్ డ్యాం సేఫ్టీ బృందం శనివారం పరిశీలించింది. 24 మందితో కూడిన బృందం సభ్యులు, వరదలకు గెట్లలలో ఎదురైన సమస్యలు, కోతకు గురైన ప్రాంతాలను పరిశీలించింది. ప్రాజెక్టు స్థితిగతులు సేఫ్టీ సమస్యల పట్ల స్టేట్ సెంట్రల్ ఉన్నతాధికారులకు నివేదికలు అందించినట్లు అధికారులు తెలిపారు.



# బీజేపీ సీఎం అభ్యర్థిగా పురందరేశ్వరీ..?

**జయభేరి, ఒంగోలు :**

పొలిటికల్ వర్గాల్లో ఇదో హాట్ టాపిక్.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కుమార్తె కూడా దగ్గుపాటి పురందేశ్వరి ఈసారి ఎన్నికలలో ముఖ్యమంత్రి అభ్యర్థిగా బరిలోకి దిగబోతున్నారట. 2024 ఎన్నికల్లో దగ్గుపాటి పురందేశ్వరి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బరిలోకి దిగాలని భావిస్తున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి విశాఖ పర్యటన నేపథ్యంలో పలు ఊహాగానాలు మొదలయ్యాయి. ఇప్పటికే ఎన్డీఏ భాగస్వామిగా ఉన్న జనసేనతో కలిసి రాష్ట్రంలో ప్రత్యామ్నాయ అలయన్స్ గా పోటీ చేసే క్రమంలో ముఖ్యమంత్రి అభ్యర్థిగా పురందేశ్వరిని ప్రకటించాలన్న డిమాండ్ ప్రస్తుతం బీజేపీతో పాటు ఆమె అనుచరుల్లో పెద్ద ఎత్తున వినిపిస్తుందని టాక్.. పురందేశ్వరి ముఖ్యమంత్రి అభ్యర్థిగా జనసేనతో కలిసి ఎన్నికలకు వెళితే మంచి ఫలితాలు వస్తాయన్న లెక్కలు వేస్తున్నారట ఆమె అభిమానులు, బీజేపీ నేతలు.. రాష్ట్రంలో అధికార పార్టీపై తీవ్ర అసంతృప్తి ఉన్నా ప్రధాన ప్రతిపక్షమైన తెలుగు దేశం దాన్ని అవకాశంగా మలుచుకోలేకపోతుందని, ఆ వ్యాక్యూమ్ ను ఫిల్ చేయాలంటే ఒక ప్రధాన ప్రత్యామ్నాయం కావాలని, దానికి పురందేశ్వరి ముఖ్యమంత్రి అభ్యర్థిగా జనసేన, బిజెపి కలిసి వెళ్తే అయ్యే అవకాశం ఉందని దగ్గుపాటి అనుచరుల పొలిటికల్ తాజా విశ్లేషణ అట. అందుకు అనువైన వాతావరణం రాష్ట్రంలో ఉందని పవన్ కళ్యాణ్ సామాజిక వర్గానికి చెందిన దాదాపు 20 శాతం పైగా రాష్ట్రంలో ఉన్న కాపు, తెలగ, వంటరి, బలిజ సామాజిక వర్గాలతో పాటు పురందేశ్వరికి చెందిన కమ్మ సామాజిక వర్గాన్ని కలిపి ఉమ్మడి నాయకత్వంతో ముందుకు వెళ్లగలిగితే మిగతా వర్గాలు కూడా కలిసి వచ్చే అవకాశం ఉంటుందని.. ఇది కచ్చితమైన ప్రత్యామ్నాయం అవుతుందని విశ్లేషిస్తున్నారట. మాజీ కేంద్రమంత్రిగా రెండుసార్లు పార్లమెంటుకి వెళ్లిన అనుభవం ఉన్న నేతగా, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కుమార్తెగా, మంచి వాగ్ధాటి కలిగిన మహిళ నేతగా




అనేక సానుకూల అంశాలు దోహదం చేస్తాయని, ప్రస్తుతమున్న రాష్ట్ర ప్రభుత్వంపై గట్టిగా ఈ ఆరు నెలలు ఫైట్ చేసినా ప్రజల్లో ఒక బలమైన నమ్మకాన్ని విశ్వాసాన్ని కలిగించగలిగితే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అంత సులభం కాకపోయినా అవకాశాలు ఉన్నాయని కూడా పార్టీ కేడర్ ఆలోచిస్తుందని సమాచారం..అదే సమయంలో ఈ ప్రతిపాదనను పవన్ కళ్యాణ్, జనసేన శ్రేణులు అంగీకరిస్తాయా అన్న దానిపైనా చర్చ జరిగిందట. అయితే పవన్ కళ్యాణ్ కి గతంలో చట్టసభల్లో పని చేసిన అనుభవం లేకపోవడం, జనసేన సంస్థాగతంగా పూర్తిగా పట్టు సాధించకపోవడం, రాష్ట్రంలో మెజార్టీ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు కూడా లేకపోవడం లాంటి అనేక కారణాలవల్ల పవన్ కళ్యాణ్ 2024 కి ఈ ప్రతిపాదనని ఆహ్వానిస్తారని ఓ వర్గం భావిస్తోందట. గతంలోనే ఒక సందర్భంలో తనకు ముఖ్యమంత్రి కంటే అసెంబ్లీలో జనసేనకు కొంతమంది ఎమ్మెల్యేల అవసరం ఉందని, మొదటిగా తన ప్రయత్నం కూడా ఆ దిశగానే ఉంటుందని బహిరంగ సభలోనే పవన్ ప్రకటించిన అంశాన్ని వాళ్లు ప్రస్తావిస్తున్నారట. పవన్ కళ్యాణ్ పదవుల కోసం పాకులాడే నాయకుడేమీ కాదని రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా పురందేశ్వరి నాయకత్వాన్ని ఆమోదిస్తారని, అవసరమైతే పవన్ కళ్యాణ్ కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వంలో కీలకమైన శాఖకి కేంద్ర మంత్రి అయ్యే అవకాశం కూడా ఉంటుందని ఆ ప్రతిపాదనతో ముందుకు వెళితే జనసేన శ్రేణులు కూడా ఆహ్వానించవచ్చు అన్న ఆలోచన కూడా నడుస్తోందట. 2024లో పురందేశ్వరిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించినా ఆంధ్రప్రదేశ్లో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేయడం అంత సులభం కాదు.. కాబట్టి అదే సమయంలో కేంద్రంలో బిజెపి వచ్చే అవకాశాలు ఎక్కువ ఉంటాయని.. కేంద్ర మంత్రిగా అవకాశాన్ని ఇచ్చే ప్రతిపాదనలతో ముందుకు వెళ్లే అవకాశాలు ఉన్నట్టు కొన్ని వర్గాల నుంచి వస్తున్న సమాచారం. అందుకు ప్రయత్నాలు కూడా ప్రారంభమయ్యాయని, ఆ దిశగా ప్రాథమిక చర్చలు కూడా జరుగుతున్నట్టు బోగట్టా..!ఇప్పటివరకు విశాఖ పార్లమెంట్ నుంచి పురందేశ్వరి పోటీ చేస్తారన్న వార్తల నేపథ్యంలో ఒకవేళ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రతిపాదన వచ్చి, ఆ దిశగా ముందుకు వెళితే పురందేశ్వరి ఏ నియోజకవర్గంలో నుంచి అసెంబ్లీకి పోటీ చేస్తారన్న చర్చ కూడా ప్రారంభమైంది.. గతంలో 2004లో బాపట్ల కాంగ్రెస్ ఎంపీగా, కేంద్ర మంత్రిగా పనిచేసిన అనంతరం 2009లో విశాఖ లోక్ సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆమె పోటీ చేసి విజయం సాధించి మళ్లీ కేంద్ర మంత్రి అయ్యారు. ఆ తర్వాత 2014లో రాజంపేట నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగి అక్కడ ఓటమిపాలయ్యారు. 2019లో తిరిగి విశాఖ లోక్సభ నుంచి పోటీ చేసి కేవలం 30 వేల ఓట్ల మాత్రమే ఆమె సాధించారు. దీంతో 2024 ఎన్నికల్లో విశాఖ నుంచే లోకసభకు పోటీ చేస్తారని కూడా ఒక చర్చ నడిచింది. అయితే తాజా ప్రతిపాదన నేపథ్యంలో ఆమె తన సొంత నియోజకవర్గమైన పర్చూరు నుంచి పోటీ చేస్తారన్న ఆసక్తికరమైన చర్చ కూడా జరుగుతుంది. పర్చూరులో 2019లో పుందేశ్వరి భర్త దగ్గుపాటి వెంకటేశ్వర రావు వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన నేపథ్యం ఉంది. గతంలో కూడా దగ్గుపాటి ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా పనిచేసిన నేపథ్యం కూడా ఉండడం, స్థానిక బలం బలగం ఉన్న నేపథ్యంలో అదే సురక్షితమైన స్థానమని భావిస్తున్నారట. అదే సమయంలో విశాఖ నగర పరిధిలోని నియోజకవర్గాలను కూడా పరిశీలిస్తున్నారట. అయితే ఎక్కువ మంది మాత్రం పరుచూరి పైనే సిఫార్సు చేస్తున్నారట. ఒకవేళ ముఖ్యమంత్రి అభ్యర్థిగా బరిలోకి దిగాలంటే పరుచూరి అసెంబ్లీ నుంచి, లేదంటే ఆమెను ఎంపీ గానే పోటీ చేయించాలన్న ఆలోచన భారతీయ జనతా పార్టీకి ఉంటే.. విశాఖ నుంచి ఆమె పోటీ చేసే అవకాశాలు ఎక్కువ ఉన్నట్టు సమాచారం. అయితే, రాజకీయాల్లో ఏదైనా సాధ్యమే కావున 2024 ఎన్నికల్లో పురందేశ్వరి పాత్ర ఎలా ఉండబోతుందన్న ఆసక్తికర చర్చ ఏపీ రాజకీయాల్లో నడుస్తోంది.

# పోలవరం ప్రాజెక్టు.. ముందుకు.. వెనుక..

**జయభేరి, ఏలూరు :**

పోలవరం ప్రాజెక్ట్ మొదటి దశలో 41.15 మీటర్ల వరకూ నీటిని నింపడానికి రూ.10,911.15 కోట్లు వరద నష్టం రూ.2 వేల కోట్లు నిధులకు ఆర్థిక శాఖ అభ్యంతరం చెప్పలేదని జలశక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు పార్లమెంటులో ప్రకటించారు. పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతి మేరకు నిధులను విడుదల చేయడానికి ఎలాంటి అభ్యంతరం లేదని కేంద్రం ప్రకటించింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని మొదటి దశలో 41.5మీటర్లకు పరిమితం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయానికి వచ్చినట్లు పార్లమెంటులో కేంద్రం ఇచ్చిన సమాధానాల ఆధారంగా స్పష్టమవుతోంది. పోలవరం ఎత్తును 41.5 మీటర్లుగానే పదేపదే కేంద్రం ఉటంకిస్తోంది.పోలవరం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పంపించే ప్రతిపాదనలను కేంద్రం ఆమోదించిన తర్వాత, పనుల జరిగే తీరు ఆధారంగా నిధుల విడుదల ఉంటుందని జల్‌శక్తి సహాయ మంత్రి బిశ్వేశ్వర్ టుడు తెలిపారు. మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లోక్‌సభలో గురువారం లిఖితపూర్వక సమాధానమిచ్చారు.పోలవరంలో 41.15 అడుగుల మేర నీటి నిల్వ చేసేందుకు అవసరమైన పనులు పూర్తి చేసేందుకు రూ.10,911 కోట్లు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. వరదలతో




దెబ్బతిన్న డయా ఫ్రం వాల్ మరమ్మతులు చేయడానికి మరో రూ.2 వేల కోట్లు ఇచ్చేందుకు కేంద్ర ఆర్థికశాఖ అభ్యంతరం వ్యక్తం చేయలేదని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.41.15 మీటర్ల మేర నీటి నిల్వకు అవసరమైన పనులు చేయడానికి సవరించిన అంచనాలు రూ.17,144.06 కోట్లతో ప్రతిపాదనలు సమర్పించింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఈ ఏడాది జూన్ 23న లేఖ రాసిందని కేంద్ర మంత్రి లోక్‌సభలో తెలిపారు. ఈ ప్రతిపాదనలో ప్రాజెక్టు మొదటి దశలో పాక్షికంగా ముంపునకు గురయ్యే 36 గ్రామాల పరిధిలోని 16,642 కుటుంబాలను పునరావాసంలో చేర్చారని వివరించారు.మరోవైపు ప్రాజెక్టు నిర్మాణం మొదటి దశలో ఉండగా పునరావాసం అంశం ప్రాజెక్టు రెండో దశలో ఉందని తుడు పార్లమెంటులో తెలిపిన సమాధానంలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ తాజా ప్రతిపాదనను కేంద్రం ఆమోదించాల్సి ఉందని, ఆ తర్వాత కేంద్రం సూచించే విధి విధానాల ఆధారంగా నిధుల విడుదల ఉంటుందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. మొత్తం మీద పోలవరం ప్రాజెక్టు ఎత్తు తొలి దశలో 41.5 మీటర్లకు పరిమితం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహనకు వచ్చినట్లు కనిపిస్తోంది. పరిహారం, పునరావాసం కోసం పెద్ద ఎత్తున ఖర్చు చేయాల్సి ఉండటంతో ప్రభుత్వాలు వెనకడుగు వేస్తున్నట్లు కనిపిస్తోంది.

# బెజవాడ వైసీపీ ఎంపీ లెక్కేంటీ..

**జయభేరి, విజయవాడ :**

ఆంధ్రప్రదేశ్ లో అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వై నాట్ 175 స్లోగన్ తో ముందుకెళ్తుంది. అసెంబ్లీ స్థానాలు అన్నింటిలో పాగా వెయ్యాలంటూ సీఎం జగన్ పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. మరి ఎంపీ సీట్ల పరిస్థితి ఏంటని అనుమానం వస్తుంది. రాజధాని అమరావతి ని ఆనుకుని ఉన్న కీలకమైన విజయవాడలో ఈసారైనా వైసీపీ గెలుస్తుందా అనే అనుమానాలు మొదలయ్యాయి. విజయవాడ ఎంపీగా వరుసగా రెండుసార్లు టీడీపీ అభ్యర్థి కేశినేని నాని గెలిచారు..గత ఎన్నికల్లో కేశినేని పై వైసీపీ నుంచి పొట్లూరి వరప్రసాద్ పోటీ చేసి ఓడిపోయారు. ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత పీవీపీ బెజవాడవైపు గానీ వైసీపీ వైపు గానీ కన్నెత్తి కూడా చూడలేదు.సొంత పనులు, ఇతర వ్యవహారాలతో పీవీపీ పార్టీకి దూరంగా ఉంటున్నారు. అప్పుడప్పుడు ట్విట్టర్ పోస్టింగ్ ల్ ద్వారా తానొకడిని ఉన్నానని గుర్తు చేస్తుంటారు వరప్రసాద్.దీంతో బెజవాడ పార్లమెంట్ పరిధిలో పార్టీకి సరైన నాయకుడు లేక అతీగతీ లేని పరిస్థితి ఏర్పడింది.2019 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత పార్టీకి దూరంగా ఉంటున్నారు వరప్రసాద్.. అయితే పార్లమెంట్ పరిధిలో ఒకే ఒక్క అసెంబ్లీ స్థానం టీడీపీ గెలిచింది. మిగిలిన 6 చోట్ల వైసీపీ గెలిచింది. కానీ ఎంపీగా టీడీపీ నుంచి కేశినేని నాని గెలవడం అధికార పార్టీకి



కాస్త ఇబ్బందికరంగా మారింది. ఈ పరిస్థితిని చక్కబెట్టుకుని వచ్చే ఎన్నికల్లో ఎంపీ సీటు గెలిచేందుకు అధిష్టానం ఏ మాత్రం దృష్టి పెట్టడం లేదు. విజయవాడ పార్లమెంట్ ఉన్న ఎన్టీఆర్ జిల్లాకు జిల్లా అధ్యక్షుడు ఉన్నారు కానీ ఎంపీ అభ్యర్థి లేకపోవడం కొన్ని సందర్భాల్లో పార్టీకి సమస్యలు తెచ్చి పెడుతుంది. పీవీపీ స్థానంలో సరైన అభ్యర్థి దొరకడం లేదని.... అందులోనూ టీడీపీని ఎదుర్కొనే బలమైన నాయకుడి కోసం చూస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఒకవైపు వైసీపీలోకి ఇతర పార్టీల నుంచి చేరికలు జరుగుతుండగా... కీలకమైన స్థానాన్ని ఖాళీగా ఉంచడం పట్ల కార్యకర్తల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.ఇంతవరకూ విజయవాడ పార్లమెంట్‌కు అభ్యర్థి లేకపోవడంతో వచ్చే ఎన్నికల్లో ఎవరు బరిలో ఉంటారనే చర్చ కొనసాగుతుంది. ఇటీవల విజయవాడ ఎంపీ కేశినేని నాని... సొంత పార్టీపై విమర్శలు గుప్పిస్తుండటం. వైసీపీ నాయకులపై పొగడ్తలు కురిపిస్తుండంతో ఆయన వైసీపీలో చేరుతారనే టాక్ మొదలైంది. కేశినేని నాని వైసీపీలో చేరి విజయవాడ ఎంపీగా పోటీ చేస్తారని ప్రచారం ఊపందుకుంది. అయితే ఈ విషయం పై కేశినేని నాని అనుచరులు గానీ వైసీపీ నేతలు గానీ పెదవి విప్పడం లేదు. అటు చంద్రబాబు పై కేశినేని విమర్శలు చేస్తున్న ప్రతి సందర్భంలో పీవీపీ కౌంటర్ ఇవ్వడం చూస్తే.. మళ్లీ పీవీపీ కూడా సీన్‌లోకి వస్తారా అని కూడా చర్చ జరుగుతుంది. అయితే సీఎం జగన్ మాత్రం ఈ ఇద్దరూ కాకుండా మరో కొత్త వ్యక్తిని విజయవాడ బరిలో నిలబెట్టి విజయం సాధించేలా కసరత్తు చేస్తున్నారని సమాచారం. అందుకే ఈ స్థానంలో ఇప్పటివరకూ ఇంఛార్జీని ప్రకటించలేదని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. అభ్యర్థి ఎవరు అనేది పక్కన పెడితే కీలక స్థానంలో కనీసం ఇంచార్జి కూడా లేకపోవడం టీడీపీకి కలిసొచ్చే అంశంగా మారిందంటున్నారు రాజకీయ విశ్లేషకులు.



# దసరా నాటికి వైసీపీ ఫస్ట్ లిస్ట్


**జయభేరి, విజయవాడ :**

అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాబోయే రోజుల్లో మరింత దూకుడుగా రాజకీయం చేయాలని భావిస్తోంది. ఈ విషయంలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తి ఉండదని కూడా పార్టీ వర్గాలకు సంకేతాలు పంపుతున్నారు. అందులో భాగంగానే ప్రధానమయిన అభ్యర్థుల జాబితా పై క్లారిటి ఇవ్వటం ద్వారా ఎన్నికల పై పూర్తి ఫోకస్ పెట్టేందుకు ఆస్కారం ఉంటుందని జగన్ భావిస్తున్నారని పార్టీ వర్గాలు అంటున్నాయి. ఇందులో భాగంగా అభ్యర్థుల ప్రకటన పై కూడా పూర్తి ఫోకస్ పెట్టారని అంటున్నారు. దసరా తరువాత ఎన్నికలకు సిద్దం అయ్యే క్రమంలో ముందుగా తొలి విడత అభ్యర్థుల జాబితాను ప్రకటించే ఛాన్స్ లేకపోలేదని పార్టీ వర్గాల్లో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. అధికార పార్టీలో అసెంబ్లి సీట్ అంటే ఆషామాషీ కాదు. అయితే గతంలో జగన్ కూడా అనేక సార్లు స్పష్టంగా అభ్యర్థుల ఎంపిక పై క్లారిటి ఇచ్చారు. ఇప్పుడున్న అసెంబ్లి స్దానాలకు చెందిన శాసన సభ్యులు, ఇంచార్జ్ లు తిరిగి గెలుచుకు రావాలని అప్పుడు తిరిగి వారికి మంత్రి పదవులు ఉంటాయని తొలి మంత్రి వర్గంలోనే జగన్ చెప్పిన మాటలు ఇప్పటికే పార్టీలో మారుమోగుతున్నాయి. సో అభ్యర్థుల వ్యవహరంలో జగన్ క్లారిటి గా ఉన్నారని అంటున్నారు. అందులో భాగంగానే మొదటి జాబితాలో 72 మంది అభ్యర్థుల జాబితా రెడీ అయ్యిందని పార్టీ వర్గాలు అంటున్నాయి. అయితే 72 మంది లో పాత వారే 50 మంది ఉన్నారని చెబుతున్నారు. జగన్ చేసేదే చెబుతారు, కాబట్టి ఆయన గతంలో చెప్పినటనట్లుగానే సిట్టింగ్ లకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని కూడా పార్టీ వర్గాల్లో ప్రచారం ఉంది. ఈ జాబితాను దసరా తరువాత అధికారికంగా ప్రకటించే ఛాన్స్ లు ఉన్నాయని అంటున్నారు. పార్టీ కోసం పని చేసిన వారిని, తనకు విధేయులుగా ఉన్నవారికి జగన్ ఫుల్ సపోర్ట్ చేస్తారని అనేక సందర్బాల్లో వెల్లడయ్యింది. సో పార్టీ తరపున నియోజకవర్గాల్లో అసెంబ్లి సీట్ ను ఆశించిన చాలా మందికి జగన్ సీటు కేటాయించలేని పరిస్ధితి ఉంది. ఎందుకంటే ఇప్పటికే సిట్టింగ్ లు పాతుకుపోయి ఉండటం , తిరిగి పార్టీని గెలిపించే కీలక బాధ్యతలు సైతం జగన్ వారికే అప్పగించటం తో వచ్చే ఎన్నికల్లో గెలుపు అనేదే ప్రమాణికంగా భావిస్తున్నారు. నియోజకవర్గాల్లో నెంబర్ టూ స్దానంలో ఉన్న వారితో పాటుగా, పార్టీ కోసం అహర్నిశలు పని చేస్తున్న వారికి ఇప్పటికే నామినేటెడ్ పోస్ట్ లు ఫుల్ గా పంపిణి చేశారు.ఇక రాబోయే రోజుల్లో సైతం నామినేటెడ్ పదవులు ఎక్కడెక్కడ ఉన్నా వాటిని వెతికి మరి ఆశావహులకు కట్టపెట్టం ద్వారా నియోజకవర్గంలో అసంతృప్తి నేతలను కూల్ చేస్తున్నారు. ఈ ఫార్ములా ఇప్పుడు ఫుల్ గా వర్కవుట్ అవ్వటంతో, ఇక ఎన్నికల్లో అనుకున్న లక్ష్యాన్ని సాధించటం పెద్ద సమస్య కాదని జగన్ భావిస్తున్నారని, పార్టీ వర్గాలు అంటున్నాయి. అందులో భాగంగానే ముందుగా అభ్యర్థుల జాబితా ప్రకటిస్తే, అసంతృప్తులు బయటకు వస్తారు. అలాంటి వారికి ముందుగానే డోర్ లు తెరిచేస్తే, ఎన్నికల నాటికి అలాంటి అసంతృప్తులను కవర్ చేసుకునే వీలు కూడా స్దానికంగా ఉంటుందని పార్టీ అంచనా వేస్తున్నట్లుగా విశ్లేషకులు భావిస్తున్నారు

# వరల్డ్ కప్ షెడ్యూల్‌లో భారీ మార్పులు ..?

**జయభేరి, ముంబై :**

అక్టోబర్ నవంబర్‌లలో భారత్ లోని పది నగరాల్లో జరుగనున్న వన్డే వరల్డ్ కప్ షెడ్యూల్‌లో భారీ మార్పులు తప్పవా..? భద్రతా కారణాల రీత్యా అక్టోబర్ 15న జరగాల్సి ఉన్న భారత్ పాకిస్తాన్ మ్యాచ్‌తో పాటు టోర్నీలోని చాలా మ్యాచ్‌ల షెడ్యూల్ సవరించడానికి బీసీసీఐ, ఐసీసీ చర్చలు జరుపుతున్నాయా..? అంటే అవుననే సమాధానం వినిపిస్తున్నది. ఇదివరకే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం భారత్ పాకిస్తాన్ మధ్య అక్టోబర్ 15న అహ్మదాబాద్ వేదికగా మ్యాచ్ జరగాల్సి ఉండగా అదే రోజు నుంచి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తమకు భద్రతా కారణాలు తలెత్తే అవకాశం ఉన్నదని గుజరాత్ సెక్యూరిటీ ఏజెన్సీలు బీసీసీఐని కోరిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌ను అక్టోబర్ 14న నిర్వహించాలని గుజరాత్ కోరుతోంది. ఇక తాజాగా పలు ఇతర దేశాలు కూడా తమ మ్యాచ్ షెడ్యూల్‌ను మార్చాలని బీసీసీఐతో పాటు ఐసీసీని ఆశ్రయించినట్టు తెలుస్తున్నది. పలు దేశాలు రెండు రోజుల గ్యాప్‌తో మ్యాచ్‌లు ఆడాల్సి ఉండగా మరికొన్ని సార్లు ఏకంగా ఐదు నుంచి ఆరు రోజుల లాంగ్ గ్యాప్ ఉండటంపై వాళ్లు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై నిన్న ఢిల్లీలో వరల్డ్ కప్ మ్యాచ్‌లు నిర్వహించబోయే 12 స్టేట్ అసోసియేషన్స్‌తో సమావేశానికి హాజరైన బీసీసీఐ సెక్రటరీ జై షా స్పందించారు. 'కొంతమంది సభ్యులు తమకు రెండు మ్యాచ్‌ల మధ్య గ్యాప్ తక్కువగా ఉందని, మరికొందరు ఐదారు రోజులు గ్యాప్ ఉందని మాకు చెప్పారు. మేం దీనిపై చర్చిస్తున్నాం. రాబోయే రెండు మూడు రోజులలో ఈ సమస్యను పరిష్కరిస్తాం..' అని చెప్పాడు. ఇండియా పాకిస్తాన్ మ్యాచ్‌ను అక్టోబర్ 14న నిర్వహిస్తే పాక్‌కు ఇబ్బందికర పరిస్థితి ఎదురుకానుంది. అక్టోబర్ 12న ఆ జట్టు హైదరాబాద్‌లో నెదర్లాండ్స్‌తో మ్యాచ్ ఆడి ఆ తర్వాత 14న అహ్మదాబాద్‌లో భారత్‌తో ఆడాల్సి ఉంటుంది. మధ్యలో ఒక్కరోజు గ్యాప్ మాత్రమే ఉంది. దీనిపై పాకిస్తాన్ కూడా అభ్యంతరం చెప్పే అవకాశం లేకపోలేదు. అదీగాక అక్టోబర్ 14న ఇంగ్లాండ్ అఫ్గానిస్తాన్, న్యూజిలాండ్ బంగ్లాదేశ్ మ్యాచ్ కూడా జరగాల్సి ఉంది. ఇదే రోజు భారత్ పాకిస్తాన్ మ్యాచ్ జరిగితే అది బ్రాడ్‌కాస్టర్ల మీద ప్రభావం చూపనుంది. ఈ సమస్యలపై త్వరలోనే ఐసీసీతో చర్చించి తుది నిర్ణయం తీసుకునే దిశగా బీసీసీఐ అడుగులు వేస్తోంది. ఇక స్టేట్ అసోసియేషన్స్‌తో జరిగిన మీటింగ్‌లో ప్రధానంగా వరల్డ్ కప్ నిర్వహించబోయే స్టేడియాలలో పునర్నిర్మాణ పనులు ఎక్కడిదాకా వచ్చాయి..? సౌకర్యాల వసతి ఎలా ఉంది..? టికెట్ రేట్లు, వాటిని అందజేయాల్సిన విధానాలపై చర్చించినట్టు తెలుస్తున్నది. టికెట్స్ అమ్మకాలపై ఇంకా నిర్ణయమేమీ తీసుకోలేదని బీసీసీఐ వర్గాలు తెలిపాయి.





**ఆగస్టు 10 నుంచి క్రికెట్ టిక్కెట్లు**

2023 ప్రపంచకప్ మ్యాచ్‌లకు సంబంధించి టికెట్ విక్రయ ప్రక్రియ ప్రారంభించింది భారత క్రికెట్ నియంత్రణ మండలి (BCCI). టికెట్ ప్రైసింగ్ సంబంధించి సలహాలు ఇవ్వాలని ఆతిథ్యం ఇస్తున్న అన్ని అసోసియేషన్‌లకు సమాచారం ఇచ్చింది. ఆగస్టు 10 నాటికి ఆన్‌లైన్ టిక్కెట్ విక్రయాలు ప్రారంభించాలని భావిస్తున్నారు. ఈవెంట్ షెడ్యూల్‌లో మార్పులు చేర్పులపై త్వరలోనే క్లారిటీ రానుంది. దీనిపై ఆర్గనైజింగ్ కమిటీ సభ్యుల మధ్య చర్చ జరగనుంది. బీసీసీఐ కార్యదర్శి జే షా మాట్లాడుతూ.. వచ్చే మూడు, నాలుగు రోజుల్లో షెడ్యూల్ సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. మూడు పూర్తి సభ్య దేశాలు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ICC)కి లేఖలు రాసి షెడ్యూల్‌లో మార్పులు చేయాలని అభ్యర్థించినట్టు తెలిపారు. షెడ్యూల్ మార్పు చేయాలని మూడు సభ్య దేశాలు ICCకి లేఖ రాశారు. తేదీలు, టైం మాత్రమే మారతాయి, ఆడే గ్రౌండ్ మారదు, ఆటల మధ్య ఆరు రోజుల గ్యాప్ ఉంటే, దానిని 45 రోజులకు తగ్గించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. మూడునాలుగు రోజుల్లో దీనిపై స్పష్టత వస్తుందన్నారు. ఐసిసితో సంప్రదింపులు జరిపి మార్పులు చేస్తామన్నారు షా.అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో భారత్‌పాకిస్థాన్‌ల మధ్య జరిగే మ్యాచ్‌ను కూడా రీషెడ్యూల్ చేస్తారా అని అడిగినప్పుడు, షా, "నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా, కొన్ని బోర్డులు ICCకి లేఖలు రాశాయి.

త్వరలో నిర్ణయం తీసుకుంటాం." అని సమాధానం చెప్పారు. హైప్రొఫైల్ మ్యాచ్‌కు ఎలాంటి భద్రతాపరమైన ఆందోళన లేదని షా అన్నారు. అక్టోబర్ 5 నుంచి నవంబర్ 19 వరకు 10 నగరాల్లో 48 మ్యాచ్‌లు జరగనున్నాయి. అహ్మదాబాద్‌లో ప్రారంభ మ్యాచ్‌లో ఇంగ్లండ్, న్యూజిలాండ్ ఆడనున్నాయి

# నాయకులు వస్తూ, పోతూ ఉంటారు..
# కార్యకర్తలే శాశ్వతం!

## ఈసారి మనం గెలుపుపై కాదు..
## మెజారిటీపైనే దృష్టి పెట్టాలి
## జగన్ పని అయిపోయింది..
## రాబోయే 9నెలలే కీలకం!
## నిత్యం ప్రజల్లో ఉండి అరాచక పాలనపై చైతన్యం తీసుకురండి
## పర్చూరు నియోజకవర్గ సమావేశంలో యువనేత లోకేష్

**జయభేరి, గుండ్లాపల్లి :**

ఎండా, వానను తట్టుకుని 2200 కి.మీ. పాదయాత్ర పూర్తిచేశాను, 5 కోట్లమంది ప్రజల ఆశీస్సులు, టిడిపి కుటుంబసభ్యుల ప్రోత్సాహమే నన్ను ముందుకు నడిపిస్తోందని టిడిపి యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. గుండ్లాపల్లి క్యాంప్ సైట్ లో పర్చూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... టీడీపీ కార్యకర్తలకు ఇబ్బంది వస్తే నేరుగా పార్టీనే స్పందిస్తోంది. ఏ పార్టీ చేయని విధంగా కార్యకర్తలకు సంక్షేమ నిధితో పాటు బీమా కల్పించాం. జిల్లాలో పెద్దాయన అని చెప్పుకుని తిరిగిన వ్యక్తి పార్టీ మారారు...కానీ కార్యకర్తలు మారలేదు. నాయకులు వస్తూ పోతుంటారు, కార్యకర్తలే శాశ్వతం. గత నాలుగేళ్లలో ఎంతో మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు... అక్రమ కేసులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రం సరైన దారిలో లేదు. రాబోయే తరాలు బాగుండాలంటే చంద్రబాబు సీఎం అవ్వాలి. మొదట టీడీపీ శ్రేణులపై దాడులు చేశారు, తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీలపై దాడులు చేశారు, ఇప్పుడు ఏకంగా పోలీసులపై కూడా దౌర్జన్యాలు చేస్తున్నారు. ఎన్నికలకు ఇంకా తొమ్మిది నెలల సమయం ఉంది. అందరం కలసి పోరాడి పార్టీని అధికారంలోకి తీసుకురావాలి. పని చేసేవాళ్లను ప్రోత్సహిస్తా. మన బూత్..మన భవిష్యత్ కార్యక్రమం ద్వారా అందరూ ప్రతి బూత్ వారీగా పార్టీకి మెజార్టీ తీసుకురండి, మీ భవిష్యత్ నేను చూసుకుంటా.

**పర్చూరులో మళ్లీ పసుపుజెండా ఎగరాలి!**

పర్చూరులో మళ్లీ టీడీపీ జెండా ఎగరాలి..ఏలూరి సాంబశివరావును భారీ మెజార్టీతో గెలిపించాలి. ప్రభుత్వ ఎదురుదాడులను పర్చూరు ప్రజలు ఎదుర్కొన్నారు. పర్చూరు ప్రజలు చాలా తెలివైన వాళ్లు. ఈసారి మనం గెలుపుపై కాదు..మెజారిటీపై దృష్టి సారించాలి. క్లస్టర్, బూత్, యూనిట్, మండల అధ్యక్షులు కలసి పని చేయాలి. వారానికి 5 రోజులు... రోజుకు 2 గంటలు కష్టపడండి. విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, పెట్రోల్, గ్యాస్ ఛార్జీలు విపరీతంగా పెరిగాయి. సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు అందడం లేదు.

**ప్రతిగడప తలుపుతట్టండి!**

మనం మహాశక్తి కార్యక్రమం తీసుకొచ్చాం... అధికారంలోకి వచ్చిన యేడాదిలో అమలు చేస్తాం. ప్రతి ఇంటి తలుపు తట్టండి..చివరి ఓటు పడే వరకూ కాపలా కాయాలి. నేను పాదయాత్ర ప్రారంభించినప్పుడు అడ్డుకుంటామని అన్నారు... కానీ కార్యకర్తలు వైసీపీ వాళ్లకు బుద్ధి చెప్పారు. పలానా వ్యక్తి ఓటే వేయరు అని అనుకోవద్దు..ఒకటికి పదిసార్లు తిరగండి. మంగళగిరిలో ఓడిపోయానని నేను వదిలి వెళ్లలేదు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నాను. మిమ్మల్ని అక్రమంగా ఇబ్బంది పెట్టిన వారిని నేను వదిలిపెట్టను. మీకు ఏలూరి సాంబశివరావు అండగా ఉంటాడు. ఈ 9 నెలల సమయం చాలా కీలకం.

జగన్ పనైపోయిందన్న భావనలో వైసీపీ కార్యకర్తలున్నారు. జగన్ తీరు నచ్చక టీడీపీకి ఓటేయడానికి వైసీపీ కార్యకర్తలు కూడా సిద్ధంగా ఉన్నారు. నిత్యం ప్రజల్లో ఉండి జగన్ అరాచకపాలనపై చైతన్యం తీసుకురండని అన్నారు.

# బాణాసంచా గోడౌన్ లో పేలుడు

## ఎనిమిది మంది మృతి.. 20 మందికి గాయాలు

**జయభేరి, చెన్నై :**

తమిళనాడులో బాణాసంచా గోడౌన్ భారీ పేలుడు చోటు చేసుకుంది. కృష్ణగిరి పాతపేటలోని ఓ గోడౌన్‌లో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఈ ప్రమాదంలో 8 మంది మృతి చెందగా.. మరో 20 మంది గాయపడ్డారు. గాయపడిన వారిని హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పేలుడు దాటికి సమీపంలోని ఐదు ఇల్లు ధ్వంసమయ్యాయి. శిథిలాల కింద మరికొంతమంది ఉండొచ్చని అనుమానిస్తున్నారు. భారీపేలుడు ధాటికి శరీరాలు చెల్లాచెదురయ్యాయి. ఘటన జరిగిన వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న ఫైర్ టెండర్లు, రెస్క్యూ టీమ్‌లు మంటలను ఆర్పివేసి లోపల చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. పేలుడు ధాటికి హోటల్ భవనం పూర్తిగా కూలిపోయిందని, సమీపంలోని మూడునాలుగు ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. శిథిలాల కింద చిక్కుకున్న మొత్తం వ్యక్తుల సంఖ్యను రెస్క్యూ సిబ్బంది ఇంకా గుర్తించలేదు. ప్రమాదం ఎలా జరిగిందనే దానిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# జేబులు నింపుకోవడంపైనే మంత్రి రజిని శ్రద్ధ

## చందాలతో ప్రజలే రోడ్లు నిర్మించుకునే పరిస్థితి తెచ్చారు

## అధ్వానంగా తయారైన బోయపాలెం-కొండవీడు కోట రోడ్డు పరిశీలన

**జయభేరి, పల్నాడు :**

సీఎం జగన్ ఏవిధంగా జేబులు నింపుకునే వాటికి ప్రాధాన్యం ఇస్తున్నారో అదేవిధంగా మంత్రి రజిని కూడా ఏ పనులు చేస్తే డబ్బులు వస్తాయో వాటిపైనే శ్రద్ధ పెడుతున్నారని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. శనివారం యడ్లపాడు మండలం, బోయపాలెంలో ముస్లిం సోదరులందరూ మసీదు వద్దకు విచ్చేసి ప్రత్తిపాటి వచ్చిన సందర్భంగా ప్రార్థనలు నిర్వహించి తదుపరి బోయపాలెం గ్రామంలోని చెరువులను తలపిస్తున్న రహదారులను పరిశీలించి మంత్రి రజినికి ప్రత్తిపాటి ఛాలెంజ్ విసిరారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో రహదారులు ఎంత అధ్వానంగా ఉన్నాయో తెలపడానికి బోయపాలెంకొండవీడు రహదారి మచ్చుతునక మాత్రమేనని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఎన్ని రహదారులు ఉన్నాయో.. వాటిలో ఎన్ని అధ్వానంగా ఉన్నాయో రజినికి తెలుసా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. గడప గడపకు వెళ్తునప్పుడు ఈ రహదారులు కనిపించట్లేదా అన్నారు. వైకాపా 4.5 ఏళ్ల పాలనలో ఎక్కడైనా ఒక్క రహదారినైనా వేశారేమో రజిని చెప్పాలన్నారు. చంద్రబాబు హయాంలో నాణ్యమైన రహదారులు నిర్మించబట్టే నాలుగేళ్లుగా వైకాపా నేతలు వాటిపై తిరగగలిగారని ప్రత్తిపాటి అన్నారు. ప్రస్తుతం రహదారులన్నీ చెరువులను తలపిస్తున్నా.. మంత్రి రజినికి కనిపించడంలేదా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు.



యడ్లపాడు మండలంలో రోడ్లన్నీ గుంతలమయంగా మారాయిని అన్నారు. రహదారుల దుస్థితిపై ప్రజలంతా తిట్టుకుంటున్నారని... గర్భిణీలు అయితే రహదారులపైనే ప్రసవించే పరిస్థితి వచ్చిందన్నారు.

ఆటోలు, పొలాలకు వెళ్లే ట్రాక్టర్లు, ద్విచక్రవాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా ఉంటున్నాయని తెలిపారు. రహదారులు మంజూరు చేయించి ప్రజలకు సౌకర్యవంతంగా నిర్మించాలనే ఆలోచన చేయకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. చందాలు వేసుకుని ప్రజలే రహదారులకు మరమ్మతులు చేసుకోవాల్సిన పరిస్థితి తెచ్చారన్నారు. కొండవీడు కోటకు వెళ్లే రహదారికే మరమ్మతులు చేయలేకపోతే... ప్రపంచ పర్యాటక కేంద్రంగా ఎలా తీర్చిదిద్దుతారని ప్రశ్నించారు. తెదేపా హయాంలోనే కొండవీడు కోటకు వెళ్లే అప్రోచ్ రోడ్లను రెండు లైన్లుగా మంజూరు చేశామని.. వాటిని ఎందుకు రద్దు చేశారో మంత్రి రజిని ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కొండవీడు కోటకు వెళ్లే రోడ్డునే వేయలేకపోతే.. కొండవీడు కోటను ఏ విధంగా అభివృద్ధి చేస్తారని మండిపడ్డారు. ఒక్క పని కూడా చేయకుండా.. ప్రజలను మోసం చేసిన ఏకైక ప్రజాప్రతినిధిగా రజిని చరిత్రలో నిలిచిపోయారని ఎద్దేవా చేశారు. చెరువులను తలపిస్తున్న రహదారులకు, దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయించలేకపోయిన మంత్రి రజిని ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వహ కార్యదర్శి షేక్ కరిముల్లా గారు, యడ్లపాడు మండలం అధ్యక్షులు కామినేని సాయిబాబు, కందిమల్ల రఘు రామారావు, మద్దినేటి సుబ్బారావు, బోయపాలెం గ్రామ అధ్యక్షులు రాజు, పలువురు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిసిలకు అండగా నిలిచిన "జీవన్"

**జయభేరి, జగిత్యాల :**

ఉన్నతవర్గానికి చెందినా బిసీల రిజర్వేషన్ల పెంచాల్సిన ఆవశ్యకతను ప్రభుత్వాలకు వినిపించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని బిసి సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. శనివారం బి.సి.సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్, సహా కార్యనిర్వాహక కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు జీకూరీ శ్రీహరి, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జాజాల రమేష్, నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, జిల్లా కార్యదర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్ లు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం లక్ష్మీ నారాయణతోపాటు పలువురు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్న బిసిలకు కేవలం 25 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం అన్యాయమని లోకానిక్ చాటారన్నారు. మిగతా రాజకీయ పార్టీలు జీవన్ రెడ్డి బాటలోకి రావాలని పిలుపునిచ్చారు. వివిధ పార్టీల్లో బిసి నాయకుల్లా పనిచేస్తున్న, మంత్రులుగా చెలామణి అవుతున్న ఎవరు బిసి రిజర్వేషన్ల పై మాట్లాడకపోవడంతోనే బిసిలకు అన్యాయం జరుగుతోందన్నారు. తనదైన శైలిలో స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడిన తీరుతోనైన బిసి నాయకులు, ప్రజాప్రతినిధులు స్పృహలోకి రావాలని వారు కొరారు.



# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని విమర్శించుకోవడం మానుకోవాలి

**జయభేరి, జగిత్యాల :**

నాలుగు దశబ్దాలా రాజకీయ అనుభవం కలిగిన ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డినీ విమర్శించడం మానుకోవాలని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ సూచించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేశ్ గౌడ్ పలువురు నేతలతో కలిసి ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఉన్నతవర్గానికి చెందిన వ్యక్తిగా భావింపబడినప్పటికీ, వారికి ఉన్నటువంటి రాజకీయ అనుభవం, సామాజిక దృక్పథంతో బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పనతోపాటు ముఖ్యంగా యువతకు వాసటగా నిలిచేవిధంగా బలహీన వర్గాల నిరుద్యోగులకు మరియు విద్యార్థులకు విద్య, ఉద్యోగాల్లో ప్రస్తుతం అమలు చేయబడుతున్న రిజర్వేషన్లు 25 శాతం నుండి మరింత ప్రోత్సాహకం కోసం 40శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పేర్కొనటం హర్షణీయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సైతం ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో బలహీన వర్గాలకు కనీసం రెండు సీట్లు కేటాయించబడేవిధంగా దాదాపు 40సీట్లు కేటాయించాలని ఆలోచిస్తున్న తరుణంలో బలహీన వర్గాల వక్షాన నిలబడుతున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బోగ శ్రావణి కేవలం రాజకీయంగా విమర్శించడం దురదృష్టకరమన్నారు. బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాల్లో బలహీన వర్గాలకు ప్రాధాన్యత దక్కేందుకు రాజకీయాలకు అతీతంగా కృషి చేయాల్సిన తరుణంలో అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న జీవన్ రెడ్డిని సమర్థించవలసిందిపోయి, విమర్శించడం మానుకోవాలని వెంకటేశ్ గౌడ్ హితవు పలికారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముంజాల రఘువీర్ గౌడ్, బీసీ సెల్ జిల్లా నాయకులు పోతునక మహేశ్, పోతుగంటి శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అష్టలక్ష్మి దేవాలయంలో జిల్లా న్యాయమూర్తి నీలిమ ప్రత్యేక పూజలు

**జయభేరి, కోరుట్ల :**

పట్టణంలోని ఆదర్శనగర్ లో గల అష్టలక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో అధిక శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ నీలిమ కుటుంబ సమేతంగా విచ్చేసి అష్టలక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నారాయణ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారి గాజులు చీర ఒడి బియ్యం అందజేసి ఆశీర్వచనాన్ని అందించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బూరుగు రామస్వామి గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ కటుకం రాజేంద్రప్రసాద్, సబ్ ఇన్స్పెక్టర్ రాజునాయక్ ,అర్చకులు రామకృష్ణమాచార్య ఇందుర్తి మధుసూదనా చారి, తిరుకోవెల ప్రసాద్ ,చిలుక గంగాధర్, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## జైలర్ ఆడియో లాంచ్.. స్పెషల్ అట్రాక్షన్‌గా తమన్నా



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం జైలర్. టాలీవుడ్ మిల్కీ బ్యూటీ తమన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. జైలర్ ఆగస్టు 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. డియో లాంఛింగ్ ఈవెంట్‌కు తలైవా, డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్‌తోపాటు నిర్మాతలు, నటీనటులు, అభిమానులు పెద్ద సంఖ్యలో చేరు-కున్నారు. ఈవెంట్‌లో అభిమానుల కోసం 1000 ఉచిత పాస్‌లను జారీ చేస్తున్నట్టు ప్రకటించిన వెంటనే.. కేవలం 15 సెకన్లలో మొత్తం పాస్‌లు క్లెయిమ్ చేసుకున్నారని మేకర్స్ ఇప్పటికే అప్‌డేట్ అందించారు. యాక్షన్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో మలయాళ సూపర్ స్టార్ హీరో మోహన్ లాల్, సునీల్, తమన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే సినిమాలోని పాత్రలను ఇంట్రడ్యూస్ చేస్తూ విడుదల చేసిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. జైలర్‌లో కన్నడ స్టార్ హీరో శివ-రాజ్‌కుమార్, రమ్యకృష్ణ, యోగిబాబు, వసంత్ రవి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నా-రు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందిస్తుండగా.. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. రజినీకాంత్ మరోవైపు జై భీమ్ ఫేం టీజే జ్ఞానవేల్ దర్శకత్వంలో తలైవా 170 కూడా ప్రకటించాడని తెలిసిందే. లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ లైకా ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.



## అధికారికంగా ప్రకటించిన చిత్ర యూనిట్

మిస్ శెట్టి.. మిస్టర్ పోలిశెట్టి సినిమా వాయిదా పడింది. ఈ విషయాన్ని చిత్రయూనిట్ నేడు అధికారికంగా ప్రకటించింది.అంచనాలు నిజమయ్యాయి. 'మిస్ శెట్టి.. మిస్టర్ పోలిశెట్టి' చిత్రం విడుదల వాయిదా పడింది. ఈ విషయాన్ని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. దీంతో వెండితెరపై స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టిని మళ్లీ ఎప్పుడెప్పుడు చూద్దామా అని వేచిచూస్తున్న అభిమానులకు నిరాశ ఎదురైంది. అనుష్క యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి కాంబినేషన్‌లో 'మిస్ శెట్టి.. మిస్టర్ పోలిశెట్టి' మూవీ ప్రకటించనప్పటి నుంచి చాలా ఆసక్తి నెలకొంది. టీజర్, పాటలు కూడా ఆకట్టుకున్నాయి. ఆగస్టు 4వ తేదీన ఈ సినిమాను రిలీజ్ చేయనున్నట్టు చిత్ర యూనిట్ గతంలో ప్రకటించింది. అయితే, ఈ మూవీ ఆ తేదీకి రావట్లేదని ఇప్పుడు వెల్లడించింది. మిస్ శెట్టి.. మిస్టర్ పోలిశెట్టి సినిమాను ఆగస్టు 4వ తేదీన విడుదల చేయలేకున్నామని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న యూవీ క్రియేషన్స్ నేడు అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఓ ట్వీట్ చేసింది. "పోస్టు ప్రొడక్షన్ పనుల్లో ఆలస్యం కారణంగా ఆగస్టు 4వ తేదీన సినిమాను విడుదల చేయలేకున్నాం. రిలీజ్‌ను వాయిదా వేశాం. అన్‌లిమిటెడ్ ఫన్, ఎంటర్‌టైన్మెంట్‌తో అతి త్వరలో ముందుకు వస్తాం. కొత్త రిలీజ్ డేట్, థియేట్రికల్ ట్రైలర్ డేట్‌ను త్వరలో ప్రకటిస్తాం" అని యూవీ క్రియేషన్స్ ట్వీట్ చేసింది. ట్రైలర్‌తో పాటే ఈ మూవీ కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటించే ఛాన్స్ ఉంది. మిస్ శెట్టి.. మిస్టర్ పోలిశెట్టి చిత్రం వాయిదా పడుతుందని కొద్ది రోజులుగా వాదనలు వినిపిస్తుండగా.. ఇప్పుడు అధికారికంగా ఖరారైంది. ఈ చిత్రానికి పి.మహేశ్ బాబు దర్శకత్వం వహిస్తుండగా.. యూవీ క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. రధన్ మ్యూజిక్ డైరెక్టర్‌గా ఉన్నాడు. కామెడీ, లవ్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం ఉండనుందని టీజర్ చూస్తే అర్థమవుతోంది. ఇప్పటికే మూడు లిరికల్ సాంగ్స్ కూడా రిలీజ్ అయ్యాయి. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం భాషల్లోనూ ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు చిత్ర యూనిట్ ప్రకటించింది. 2020లో అనుష్క నిశ్శబ్దం మూవీ చేసింది. అయితే, అది ఓటీటీలో నేరుగా రిలీజ్ అయింది. 2019లో సైరా నరసింహా రెడ్డిలో అతిధి పాత్రలో అనుష్క వెండితెరపై కనిపించింది. అయితే, ఆమె చివరగా పూర్తిస్థాయి పాత్ర చేసింది 2018లో వచ్చిన భాగమతి చిత్రంలో. సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ మిస్ శెట్టి.. మిస్టర్ పోలిశెట్టిలో హీరోయిన్‌గా చేస్తోంది అనుష్క. అందుకే ఈ చిత్రం కోసం ఆమె అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఆగస్టు 4వ తేదీ నుంచి రిలీజ్ వాయిదా పడడంతో అనుష్కను వెండితెరపై మళ్లీ చూసేందుకు ఇంకొంత ఆలస్యం కానుంది. మరోవైపు, 2021లో జాతిరత్నాలు మూవీ సూపర్ హిట్ తర్వాత నవీన్ పోలిశెట్టి చేస్తున్న మూవీ కూడా ఇదే కావటంతో మరింత ఆసక్తి నెలకొని ఉంది.



## 'భోళా శంకర్' లో మెగాస్టార్ చిరంజీవి, కీర్తి సురేష్

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ మెగా మాస్‌యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోలా శంకర్'. స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో తమన్నా భాటియా కథానాయికగా నటిస్తుండగా, చిరంజీవి సోదరిగా కీర్తి సురేష్ నటిస్తున్నారు. రామబ్రహ్మం సుంకర ఈ భారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు. రెండు రోజుల క్రితం విడుదలైన ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పటి వరకు 14.5 M+ వ్యూస్ తో వీడియో టాప్ ట్రెండింగ్‌లో ఉంది. చిరంజీవి స్వాగ్, అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్, పవర్ ఫుల్ డైలాగ్ డెలివరీ అభిమానులు, మాసెస్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. భోళా శంకర్ యాక్షన్, మాస్ ఎలిమెంట్స్ ఎక్కువగా ఉంటాయని ట్రైలర్ ద్వారా అర్థమైంది. అయితే ఫ్యామిలీ ఆడియన్స్‌కి నచ్చే అంశాలు ఈ సినిమాలో ఉన్నాయి. అన్న చెల్లెల బంధం సినిమాకు ప్రధాన ఆకర్షణ. అన్న చెల్లెలుగా చిరంజీవి, కీర్తి సురేష్‌ల సీక్వెన్స్‌లు సినిమాకు బలంగా నిలుస్తాయి. వీరిద్దరూ బ్యూటీఫుల్ కెమిస్ట్రీని పంచుకున్నారు. ఈ రెండు పాత్రల మధ్య హ్యూమర్, డ్రామా, భావోద్వేగాలు ఉంటాయి. కాబట్టి, భోళా శంకర్ ఒక వర్గం ప్రేక్షకులకు పరిమితం కాదు. మాస్, యూత్, ఫ్యామిలీస్‌ని సమానంగా ఆకట్టుకునే సినిమాగా ఉంటుంది. అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహతి స్వర సాగర్ సంగీతం, డడ్లీ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్ గా, ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ గా పని చేస్తున్నారు. సత్యానంద్ కథ పర్యవేక్షణ చేయగా తిరుపతి మామిడాల డైలాగ్స్ అందిస్తున్నారు. కిషోర్ గరికిపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాత. భోళా శంకర్ ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.



## హీరోయిన్ పాత్రలే అక్కర్లేదు..

రెండో తరగతిలోనే కెమెరా ముందుకు వచ్చింది. ఆరో తరగతికే ఒక షోకు హోస్ట్‌గా మారింది. కన్నడ అందం నిషా రవికృష్ణన్ జీవితం నిండా తళుకు బెళుకులే. తాజాగా, జీ తెలుగు 'అమ్మాయిగారు' పాత్రలో ఒదిగిపోయిన నిష 'జిందగీ'తో పంచుకున్న ముచ్చట్లు.. నేను పుట్టి పెరిగింది బెంగళూరులోనే. నాన్న రవికృష్ణన్ స్టేజ్ యాక్టర్. అమ్మ పేరు ఉష. కర్ణాటక సంగీతం, భరతనాట్యం అంటే తనకు ఇష్టం. ఆరో తరగతిలో ఉండగానే 'చింటు టీవీ' అనే చానెల్లో ఓ కార్యక్రమానికి హోస్ట్‌గా చేశాను. పదో తరగతిలో 'సర్వమంగళ మాంగల్యే' అనే కన్నడ సీరియల్‌లో మొదటి అవకాశం వచ్చింది. 'గట్టిమేళ'తో నాకంటూ గుర్తింపు తెచ్చుకున్నా. అప్పుడే జీ తెలుగు నుంచి పిలుపు వచ్చింది. ఇంతకు ముందు ఎప్పుడూ హైదరాబాద్ రాలేదు. తెలుగు భాష కూడా తెలియదు. అయితేనేం, వచ్చిన కొన్ని రోజులకే ఈ వాతావరణంలో ఇమిడిపోయాను. తెలుగులో నేను నటించిన మొదటి సీరియల్ 'ముత్యమంత ముద్దు'. సీరియల్ టీమ్ చాలా సపోర్ట్ చేసింది. ఎక్కడికి వెళ్లినా 'అమ్మాయి గారు', 'అపురూప' అంటూ సీరియల్ పేరు, పాత్ర పేరు పెట్టి పిలుస్తారు. అన్నట్టు, రెండు కన్నడ సినిమాల్లో నటిస్తున్నాను. రిషభ్ శెట్టి, రక్షిత్ శెట్టి వంటి నటులతో కలిసి నటించాలని కోరిక. హీరోయిన్ పాత్రలే కావాలని నిర్మాతలకు కండిషన్ పెట్టను. 'కాంతార' వంటి సినిమాల్లో ప్రాధాన్యం ఉన్న చిన్న పాత్ర వచ్చినా చాలు. లేడీ ఓరియెంటెడ్ చిత్రాల్లో నటించాలని ఉంది. హైదరాబాద్ నాన్ వెజ్ ఫుడ్ అంటే ఇష్టం. నాకు బాగా ఇష్టమైన టూరిస్ట్ ప్లేస్ లండన్. త్వరలో అక్కడికి వెళ్తున్నా. అభిమానుల ప్రేమ నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. నా పుట్టినరోజునూ సెలబ్రేట్ చేస్తుంటారు. ఒక అభిమాని ఏకంగా నా పేరును పచ్చబొట్టుగా వేయించుకున్నాడు. ఓ ఆటోడ్రైవర్ బండి లోపల, బయట నా పోస్టర్లు వేయించాడు. పెద్దపెద్ద స్టార్స్ పక్కన నా హోర్డింగ్స్ చూసినప్పుడు ఇంతకన్నా ఏం కావాలి? అనిపిస్తుంది.



## ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ మ్యూజికల్ అప్‌డేట్..!

వారం కిందట రిలీజైన నితిన్ ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ ఫస్ట్ లుక్ పోస్టర్ విపరీతమైన రెస్పాన్స్ తెచ్చుకుంది. వక్కంతం వంశీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా డిసెంబర్ చివరి వారంలో సందడి చేయనుంది. నితిన్ ఈ సినిమాలో జూనియర్ ఆర్టిస్టుగా చేయబోతున్నట్లు వచ్చిన రూమర్‌లు నిజమేనని ఫస్ట్‌లుక్‌తో క్లారిటీ వచ్చేసింది. కెమెరాలో పడాలనే నితిన్ తాపత్రయం మాములుగా ఎంటర్‌టైన్ చేయదని ఇన్‌సైడ్ టాక్. అంతేకాకుండా షూటింగ్ బ్యాక్‌గ్రౌండ్‌లో కనిపించే జూనియర్ ఆర్టిస్ట్‌ల బాధను ఈ సినిమాలో ఫన్నీ యాంగిల్‌లో చూపించనున్నారట. అటు నితిన్‌కు ఇటు వక్కంత వంశీకు ఈ సినిమా మంచి కంబ్యాక్ అవుతుందని టాలీవుడ్ టాక్. విడుదలకింకా 5నెలలకు పైగా టైమున్నా ఈ సినిమాకు ఇప్పటి నుంచే మంచి హైప్‌ను క్రియేట్ చేసేందుకు మేకర్స్ అప్‌డేట్‌లను ప్రకటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ సింగిల్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. డేంజర్ పిల్లా అంటూ సాగే పెప్పీ నెంబర్‌ను ఆగస్టు 2న రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఓ స్పెషల్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. హారీస్ జైరాజ్ ఈ సినిమాకు స్వరాలు సమకూర్చుతున్నాడు. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాను శ్రేష్ఠ్ మూవీస్ బ్యానర్‌పై సుధాకర్ రెడ్డి నిర్మిస్తున్నాడు. ఇక నితిన్ హిట్టు చూసి చాలా కాలమే అయింది. అప్పుడెప్పుడో మూడేళ్ల కిందట భీష్మతో బంపర్ హిట్ అందుకున్న నితిన్ మళ్లీ ఇప్పటివరకు హిట్టు వాసనే చూడలేదు. ఎంతో కష్టపడి చేసిన మాచర్ల సైతం తొలిరోజే డిజాస్టర్ టాక్ తెచ్చుకుని వారంలోపే బిస్తరు కట్టేసింది. ప్రస్తుతం ఈ యంగ్ హీరో ఆశలన్నీ ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ సినిమాపైనే ఉన్నాయి.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com